సమగ్ర సమాచార పత్రిక
www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
బుధవారం, 25.02.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 125
పేజీలు: 12 వెల: రూ. 5

# భరోసాకు బ్రేక్!

## కేబినెట్‌లో స్పష్టత రాక రైతుల్లో గందరగోళం

### నిధుల విడుదలపై కొనసాగుతున్న మౌనం

- సంక్రాంతికే వస్తాయని భావించిన రైతులకు నిరాశ
- ఎన్నికల కోడ్‌తో ఆలస్యం
- ఈ నెలాఖరులో జమకు అవకాశమని సంకేతాలు
- ఒకే విడతలో నిధుల విడుదలకు కసరత్తు
- పెట్టుబడి అవసరాల మధ్య రైతుల ఆందోళన
- రేవంత్ ఆదేశాలతో ప్రక్రియకు ఊపు
- విత్తనాలు, ఎరువుల కోసం రైతుల చూపు
- అధికారిక ప్రకటన కోసం ఆశగా ఎదురుచూపు



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
రైతు భరోసా నిధులు విడుదల ఎప్పుడు. కొంత కాలంగా రైతులు ప్రభుత్వం నుంచి ఈ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో ఈ మేరకు నిర్ణయం ఉంటుందని అంచనా వేసారు. అయితే, కేబినెట్ భేటీలో మాత్రం ఎలాంటి నిర్ణయం జరగలేదు. దీంతో అసలు ఈ నిధులు ఎప్పుడు విడుదల చేస్తారనే సందేహం మొదలైంది. కాగా, ఈ నిధుల విడుదల మాత్రం ప్రభుత్వంలోని ముఖ్యులు స్పష్టత ఇస్తున్నారు. దీంతో రైతులు ఈ నిధుల జమ ప్రకటన పైన ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు. రైతులు నిరీక్షిస్తున్న రైతు భరోసా నిధుల విడుదల మరింత ఆలస్యం కనిపిస్తోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో ఎలాంటి నిర్ణయం లేకపోవటంతో.. ప్రభుత్వం నిధుల విడుదల పైన ఆలోచన మారిందనే చర్చ జరుగుతోంది. అధికారుల సమాచారం మేరకు రైతు భరోసా మిగతా 02లో

# రాజకీయ సమరం

తెలంగాణలో మారుతున్న పాలిట్రిక్స్

- బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం వెనుక ప్లాన్
- ద్విముఖ పోటీగా మారుతున్న తెలంగాణ రాజకీయాలు
- కేడర్‌ను మళ్లీ కదిలించే గులాబీ దళం
- మున్సిపల్ ఫలితాలతో మారిన సమీకరణాలు
- పట్టణ ఓటర్లలో కాంగ్రెస్ దూకుడు
- హైదరాబాద్‌పై మూడు కార్పొరేషన్ల గేమ్ ప్లాన్
- అభివృద్ధి అజెండాతో కాంగ్రెస్
- విపక్షాలకు సవాళ్లే సవాళ్లు

## కాంగ్రెస్, బీజేపీ మధ్య నేరుగా పోరు

### కామారెడ్డి నుంచి మొదలైన రాజకీయ సమరం




**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
తెలంగాణలో రాజకీయం బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా మారుతోంది. కామారెడ్డి పరిణామాలు దీనికి ఆజ్యం పోస్తున్నాయి. ఫలితంగా రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం ప్రస్తుతం ఆసక్తికరమైన మలుపు తిరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరాటాలు ప్రజాక్షేత్రంలో హోరెత్తుతుంటే, ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం పాటిస్తోందనే చర్చ జరుగుతోంది.

**ద్విముఖ పోరుతో..**
రాష్ట్రంలో ప్రధాన పోటీ తమ మధ్యే అన్నట్లుగా కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు వీధి పోరాటాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. కామారెడ్డిలో మొదలైన నిరసన జ్వాలలు క్రమంగా రాష్ట్రమంతటా విస్తరించడం చూస్తుంటే.. ప్రజల్లో ఇతర ప్రత్యామ్నాయం లేదనే భావన కలిగించడం ఈ రెండు పార్టీల ఉమ్మడి ఎత్తుగడగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయి సమస్యలపై ఈ రెండు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ వార్తల్లో నిలుస్తుండడంతో రాజకీయం అంతా వారి చుట్టూనే తిరుగుతోంది.

**బీఆర్ఎస్ సైలెంట్ వెనుక..**
మరోవైపు బీఆర్ఎస్ అధినాయకత్వం ప్రస్తుతానికి కొంత వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నా, అది ముందస్తు వ్యూహంలో మిగతా 02లో

హెచ్ఎండీఏ

## పరిధి పెంపు

మరో నాలుగు గ్రామాలను కలిపిన సర్కార్

- నవాబ్ పేట్ మండలంలోని పల్లెలు విలీనం
- 11 జిల్లాలకు విస్తరించిన హెచ్ఎండీఏ పరిధి
- 10,472 చ.కి.మీకి పెరిగిన మెట్రో ప్రాంతం
- నగరాభివృద్ధికి కీలక ప్రాజెక్టులకు ఆమోదం
- 1359కి చేరిన గ్రామాల సంఖ్య

09

స్వర్ణ దేవాలయంలా..

## భాగ్యలక్ష్మి ఆలయం

కేంద్ర మంత్రి బండి



- అధికారంలోకి రాగానే అదే చేస్తాం
- హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం
- కాంగ్రెస్ వచ్చాక దాడులు పెరిగాయి
- ఢిల్లీకి మూటలు మోసేందుకే రేవంత్ పని కొస్తాడు
- ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీ ముక్కలు
- సనాతన ధర్మంపై, హిందూ దేవాలయాలపై దాడులను తిప్పికొడదాం
- సీఎం రేవంత్ పై ఆరోపణలు

09

# నెట్టెంపాడు లిఫ్ట్ పూర్తయ్యేనా?

## దశబ్దాలుగా సా..గుతున్న పనులు.. ఎక్కడికక్కడే పెండింగ్ లో కాలువల పనులు

05

- కాలువల నిర్మాణానికి ఇంకా సేకరించని భూములు... భూసేకరణ పనుల్లో తీవ్ర జాప్యం
- నలుగురు ముఖ్య మంత్రులు మారినా ముందుకు సాగని లిఫ్ట్ పనులు
- నెట్టెంపాడు లిఫ్ట్ కింద రెండు జాలాశయాల నిర్మాణం పూర్తయినా లీకేజీ లతో సతమతం
- పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో ఈ లిఫ్ట్ వైపు కన్నెత్తి చూడని అప్పటి సీఎం కెసిఆర్
- 2 లక్షల ఎకరాలకు నీరందించే ఈ లిఫ్ట్ లో కేవలం 58 వేల ఎకరాలకు అందుతున్న వైనం
- ఈ లిఫ్ట్ వంద శాతం పూర్తయితే గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలు సస్యశామలం



రూ.300 కోట్ల విలువైన


# స్థలం స్వాధీనం

మాదాపూర్ పరిధిలోని కాకతీయ హిల్స్ ఆక్రమణలపై

## హైడ్రా ఉక్కుపాదం

హైదరాబాద్‌లో పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణదారులపై హైడ్రా ఉక్కు పాదం మోపుతోంది. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగి అక్రమార్కుల చేతుల్లో కబ్జాకు గురవుతున్న విలువైన భూములను స్వాధీనం చేసుకుంటున్నది. ఈ క్రమంలో తాజాగా మంగళవారం మాదాపూర్ పరిధిలోని కాకతీయ హిల్స్‌లో సుమారు రూ. 300 కోట్ల విలువైన 4,090 చదరపు గజాల పార్కు స్థలంతో పాటు ఇతర కామన్ ల్యాండ్‌ను హైడ్రా కాపాడింది. నకిలీ పత్రాలతో ఈ భూములను కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నించడంతో, స్థానిక అసోసియేషన్ హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు, సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, అక్రమ కబ్జాలపై చర్యలు చేపట్టారు. కబ్జాకు గురయ్యే ప్రమాదంలో ఉన్న స్థలాలకు కంచె ఏర్పాటు చేసి రక్షణ కల్పించారు. 1979 నాటి లేఅవుట్ నిబంధనల ప్రకారం ఈ బహిరంగ ప్రదేశాలు ప్రజావసరాల కోసం కేటాయించినవని అధికారులు స్పష్టం చేశారు. ఈ చర్యలతో స్థానికులు హైడ్రా అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి అక్రమాలపై కఠిన చర్యలు కొనసాగించాలని కోరుతున్నారు.

-ముద్ర, హైదరాబాద్





ఇళ్లు కూల్చి..

# గాంధీ విగ్రహం వద్దు

## సీఎం రేవంత్ కు గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ విజ్ఞప్తి

09

- మూసీ తీరంలో ఇళ్ల కూల్చివేతపై అభ్యంతరం
- పేదల ఇళ్లను తొలగించడం గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధమని తుషార్ వ్యాఖ్యలు
- విగ్రహాల కంటే ప్రజల అవసరాలే ముఖ్యమన్న బాపూజీ
- మూసీ సుందరీకరణలో గృహాల తొలగింపుపై వివాదం
- గాంధీ పేరుతో నిర్వాసితులను చేయొద్దని సీఎం కు విజ్ఞప్తి



## నేటి నుంచే ఇంటర్ పరీక్షలు

5 నిమిషాల 'లేట్ ఎంట్రీ' సడలింపు

03

- విద్యార్థులకు ఉపశమనం.. కఠిన నిబంధనలలో మార్పు
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు సీఎస్ ఆదేశాలు
- కేంద్రాల్లో సీసీటీవీలు, మెడికల్ సదుపాయాలు తప్పనిసరి

# గణపతి అడవిలో లేరు

బయట ఎక్కడో షెల్టర్ తీసుకుంటున్నడు

- ఇంకా అజ్ఞాతంలో ఉన్న 11 మంది మాతో చర్చలు జరుపుతున్నారు
- త్వరలోనే వారు బయటకు వస్తారు
- మీడియాతో డీజీపీ శివధర్ రెడ్డి
- తెలంగాణ పోలీసులకు లొంగిపోయిన దేవ్ జీ, మల్లారెడ్డి, బడె చొక్కారావు, నూనె

02





ముద్ర

పులులకు వైరస్.. అంతుచిక్కడం లేదన్న డాక్టర్లు.. అప్రమత్తమైన జు అధికారులు.. అత్యవసర పరిస్థితి ప్రకటన.. పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**

**సిలబస్ పూర్తి అవగాహన**
పరీక్షల ముందు మొత్తం సిలబస్‌ను ఒకసారి పూర్తిగా రివైజ్ చేయాలి. ముఖ్యమైన టాపిక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.





# ‘భరోసా’కు బ్రేక్..


(మొదటి పేజీ తరువాయి)

నిధుల విడుదల ప్రక్రియ రెగ్యులర్ ప్రాసెస్ కావటంతో.. కొత్తగా కేబినెట్ లో చర్చ అవసరం ఉండదని చెబుతున్నారు. ఇప్పటికే నిధుల సమీకరణ పూర్తి కావటంతో... ఈ నెలాఖరులో నిధులు విడుదల చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. వాస్తవంగా సంక్రాంతి సమయంలోనే నిధులు విడుదల చేస్తారని రైతులు వేచి చూసారు. కాగా, తాజాగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తి కావటంతో.. కోడ్ ఎత్తివేసిన వెంటనే రైతుల ఖాతాల్లో.. ఈ నెల 17వ తేదీ నిధులు జమ చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పటి వరకు ప్రభుత్వం అధికారికంగా భరోసా నిధుల జమ పైన ఎలాంటి ప్రకటన చేయలేదు. అధికారులు మాత్రం ఈ నెలాఖరులోకా నిధుల విడుదలకు అవకాశం ఉందని చెబుతున్నారు.

**కేబినెట్ లో నిర్ణయం వేచి చూసినా..**
ఈ నెల చివరి వారంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అధికారులు చెబుతున్నారు. యాసంగి సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఈ నిధులను ఒకే విడతలో రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కసరత్తు వేగవంతం చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. రైతులకు సాగు పెట్టుబడికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. మునిసిపల్ ఎన్నికల కోడ్, ఇతర సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియను ఇప్పుడు వేగవంతం చేశారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు డబ్బు అవసరమైన తరుణంలో ప్రభుత్వం రైతు భరోసా విడుదల చేస్తే తమకు ఎంతో ఊరట కలుగుతుందని రైతులు భావిస్తున్నారు. దీంతో.. ప్రభుత్వం ఈ నిధుల జమ పైన చేసే ప్రకటన కోసం రైతులు వేచి చూస్తున్నారు.

# కల్తీ నెయ్యి : చంద్రబాబు, పవన్ సంచలన వ్యాఖ్యలు

**ముద్ర, అమరావతి**



ఏపీలో కల్తీ నెయ్యి వ్యవహారం పెద్ద ఎత్తున రాజకీయ రచ్చకు దారి తీసిన సంగతి విధితమే. దీని మీద ఎన్నో డిబేట్స్ జరిగాయి, ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇక ఇపుడు నిండు అసెంబ్లీలో శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారు అన్న దాని మీద మంగళవారం సుదీర్ఘమైన చర్చ సాగింది. ఈ చర్చ కోసం జీరో అవర్ ని కూడా రద్దు చేశారు. కూటమి నుంచి అనేక మంది ఎమ్మెల్యేలు మంత్రులు మాట్లాడారు, ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు కల్తీ నెయ్యి అంశం మీద అసెంబ్లీలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**కుట్ర జరిగిందంటూ :**
శ్రీవారి పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ఒక ప్లాన్ ప్రకారం కుట్ర జరిగిందని సిట్ తేల్చింది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడా గత త ప్రభుత్వాధినేత తప్పు చేశారని చెప్పలేదని అన్నారు. అయితే మొత్తం వ్యవహారంలో టీటీడీ బోర్డుదే తప్పని చెప్పానని పవన్ అన్నారు. ఇలా విషయం ఉంటే టీటీడీ బోర్డులోని వారిని ఎందుకు వెనుకేసుకొస్తున్నారని ఆయన వైసీపీ నేతలను ప్రశ్నించారు. నిజానికి కల్తీ జరిగిందని ఒప్పుకుంటే ఇంత చర్చ అవసరం లేదు కదా అని ఆయన అన్నారు.

**దేవుడికే తెలియాలి :**
ఇదిలా ఉంటే ఎన్‌డీడీబీ నివేదికలో జంతు కొవ్వు ఉందని చెప్పారు. సిట్ విచారణలో రసాయనాలు కలిశాయని ఉందని పవన్ వివరించారు. మరి ఆ రసాయనాలలో అసలు ఏముందో దేవుడికే తెలియాలి అని అన్నారు. దీని నుంచి ఎవరు లబ్ధి పొందేది ఉండదని అన్నారు. అయితే ఇది హిందూ మతంలో కాకుండా వేరే ఎవరికి జరిగినా ప్రపంచమంతా గగ్గోలు పెట్టేవారని పవన్ చెప్పుకొచ్చారు.

**దేవాలయాల్లో అరాచకాలు :**
వైసీపీ హయాంలో 201924 మధ్య దేవాలయాల్లో అరాచకాలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. అయితే తాను సీఎం కాగానే రెండో సంతకం టీటీడీ ఈవోను నామినేట్ చేస్తూ చేశాను అని ఆయన గుర్తు చేశారు. తమకు కులదైవంగా వెంకటేశ్వర స్వామి ఉన్నారని అన్నారు. ఆ విధంగా తనను కాపాడింది ఆ దేవదేవుడే అని చెప్పారు. ఇక తాను సిద్ధాంతపరంగానే ఎవరితో అయినా పోరాడాను అని బాబు గుర్తు చేశారు. ఆ విధంగా ఉమ్మడి ఏపీలో మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి రమ్మంటే వారు తనపైన దాడి చేశారని బాబు గతాన్ని గుర్తు చేసుకున్నారు. అయితే ఇప్పుడు మావోయిస్టు అగ్ర నేతలు అంతా ఒక్కొక్కరుగా లొంగిపోతున్నారని బాబు చెప్పారు.

**నిబంధనలు అన్నీ మార్చేసి**
మరో వైపు చూస్తే వైసీపీ అధికారం చేపట్టాక 2020 ఫిబ్రవరిలో టెండర్ నిబంధనలు టీటీడీలో పూర్తిగా మార్చారని చెప్పారు. అదే విధంగా 2022 మేలో భోలే బాబా సంస్థపై ఫిర్యాదు వచ్చిందని విచారణకు ఆదేశిస్తే 2022 ఆగస్టులో నివేదిక వచ్చిందని ఆయన సభకు చెప్పారు. ఆ తరువాత 2024 జులైలో ఎన్‌డీడీబీ నివేదిక వచ్చిందని అన్నారు. అసలు పాలు ఏమాత్రం తయారు చేయలేని కంపెనీలకు టీటీడీ నెయ్యి సరఫరా చేసేందుకు కాంట్రాక్ట్ ఇచ్చారని బాబు ఫైర్ అయ్యారు.

**ఆధారాలతోనే మాట్లాడాను**
తాను నిరాధారమైన ఆరోపణలు ఎక్కడా చేయలేదని బాబు అన్నారు. ఎన్‌డీడీబీ రిపోర్ట్ 2024 జులై 23న వచ్చిందని ఆయన చెబుతూ ఎస్ వాల్యూ5 ప్రకారం జంతు కొవ్వు ఉందన్న రిపోర్టు ఆధారంగానే తాను మాట్లాడానని ఆయన చెప్పారు. అలాగే గత పాలకులు 10 లక్షల కేజీల ఆవు నెయ్యి కోసం టెండర్లు ఇచ్చారని అన్నారు. ఆ విధంగా కల్తీ నెయ్యి కోసం వచ్చిన రిపోర్టును తొక్కి పెట్టారని చెప్పారు. అదే సమయంలో రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం అడ్డగోలుగా తొలగించారని బాబు చెప్పారు.

**ప్రమాదకరమైన రసాయనాలు**
శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిని ప్రమాదకర రసాయనాలతో తయారు చేశారని బాబు సంచలన ప్రకటన చేశారు. ప్రపంచంలో ప్రఖ్యాతి అయిన ఆ తిరుమల దేవుడి కోసం తక్కువ ధరకే ఇస్తున్నారంటే ఆలోచించుకోవాలి కదా అని ఆయన అన్నారు. ఈ విధంగా చేయడం వెనక అవినీతి గానీ, కుట్ర పూరిత ఆలోచన కచ్చితంగా ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో లడ్డూరు తయారీ చేసి కూడా ఈ రోజుకీ ఇంకా బుకాయిస్తున్నారని బాబు మండిపడ్డారు. టీటీడీకి చెందిన ఇద్దరు మాజీ చైర్మన్లు కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని చంద్రబాబు సభ దృష్టిలో పెట్టారు.

# రాజకీయ సమరం

(మొదటి పేజీ తరువాయి)

భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీజేపీ వైపు మళ్లకుండా ఉండేందుకు, అధికార పక్షం వైఫల్యాలను ఎండగట్టే సరైన సమయం కోసం వేచి చూసే ధోరణిని గులాబీ దళం అనుసరిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మళ్ళీ రేసులోకి రావాలని ప్లాన్ చేస్తోంది.

**తిరుగుబాటు దిశగా గులాబీ కేడర్**
కేవలం మౌనంగా ఉంటే ఇతర పార్టీల దూకుడు పెరిగి తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిని అధిగమించేందుకు త్వరలోనే పార్టీ అధిష్టానం నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభలు, పాదయాత్రలు లేదా ఇతర ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసే అవకాశం ఉంది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్యాడర్‌ను ఉత్తేజితం చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

**మున్సిపల్ ఎన్నికల ఫలితాల పాఠం**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు కొంత హెచ్చరికగా మారాయి. కాంగ్రెస్ తన పట్టును నిరూపించుకోగా, బీజేపీ కొన్ని పట్టణ ప్రాంతాల్లో పుంజుకుంది. ఈ ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓటర్ల నాడిని పట్టుకోవడంలో ఎక్కడ విఫలమయ్యామనే అంశంపై ఇప్పటికే అంతర్గత సమీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక నేతలను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లడమే తదుపరి లక్ష్యంగా కనిపిస్తోంది.

**రేసులోకి ఎలా వస్తుంది?**
బీఆర్ఎస్ మళ్లీ తన ప్రాభవాన్ని చాటుకోవాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, నిర్మాణాత్మక పోరాటాలు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాల అంశంపై మరోసారి గళం విప్పడం ద్వారా తెలంగాణ అస్తిత్వ కార్డును వాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ వైఫల్యాలను, బీజేపీ రాజకీయాలను ఒకేసారి టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షించే పార్టీ అనే నినాదంతో ముందుకు వెళ్తేనే తిరిగి ఆ రెండు పార్టీలకు ధీటైన పోటీ ఇచ్చే అవకాశం ఉంటుంది.

**హైదరాబాద్‌లో పట్టు**
హైదరాబాద్ సిటీపై పట్టు సాధించేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తున్నారు. మూడు కార్పొరేషన్లలో గెలిచేందుకు ప్రజల మనసుల్ని ఆకట్టుకునేలా పనులు చేపడుతున్నారు. ఇక్కడ కూడా బీజేపీ అదే ప్లాన్ వేస్తోంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 1500కు పైగా వార్డులను కైవసం చేసుకుంది. 90 శాతానికి పైగా మున్సిపాలిటీలలో అధికార పార్టీ జెండా ఎగురవేయగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కేవలం 772 వార్డులకే పరిమితమైంది. పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ పథకాలు, రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు నమ్మకం ఉంచారని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని ఆ పార్టీ నేతలు అంటున్నారు. అందుకే హైదరాబాద్ లో కొత్తగా ఏర్పాటు చేసిన మూడు కార్పొరేషన్లలో గెలవడానికి ప్లాన్ చేసుకుంటున్నారు.

**మూడు కార్పొరేషన్లపై రేవంత్ మాస్టర్ ప్లాన్**
మున్సిపల్ ఫలితాల ఊపుతో రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు జీహెచ్ఎంసీపై దృష్టి సారించింది. 2026 చివరలో లేదా 2027 ప్రారంభంలో జరగనున్న గ్రేటర్ ఎన్నికల కోసం ప్రభుత్వం భారీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగానే జీహెచ్ఎంసీ పరిధిని ప్రస్తుతం ఉన్న 650 చదరపు కిలోమీటర్ల నుండి 2000 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించే ప్రతిపాదన తెచ్చింది. చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలను గ్రేటర్ లో విలీనం చేయడం ద్వారా ఓటర్ల సంఖ్యను పెంచి, మేయర్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. జీహెచ్ఎంసీని మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి విభజించారు. గతంలో వైఎస్ఆర్ అనుసరించిన ఫార్ములాను రేవంత్ అమలు చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**అభివృద్ధి మంత్రం - మౌలిక సదుపాయాలే అస్త్రాలు**
రాబోయే మూడు కార్పొరేషన్ల ఎన్నికల లోపు నగర రూపురేఖలు మార్చాలని ప్రభుత్వం సంకల్పించింది. మూసి నది పునరుజ్జీవనం, మెట్రో ఫేజ్ 2 విస్తరణకు రూ.2,787 కోట్ల కేటాయింపు, బంజారాహిల్స్ నుండి శిల్పా లేఅవుట్ వరకు కొత్త రహదారి నిర్మాణం వంటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది. ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా విశ్వనగరం క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా నగర ఓటర్ల మనసు గెలవాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది.

**విపక్షాల ముందున్న సవాళ్లు**
ప్రస్తుత ఫలితాల నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ దూకుడును అడ్డుకోవడానికి బలమైన నాయకత్వం, స్థానిక అజెండాతో ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ తన పాత కోటను కాపాడుకోవడానికి నగర వాసుల్లో మళ్ళీ నమ్మకం కలిగించాల్సి ఉంది. ఈ త్రిముఖ పోరులో రేవంత్ రెడ్డి సర్కార్ వేస్తున్న ముందడుగులు విపక్షాలకు మున్ముందు గడ్డు కాలం మిగిల్చేలా ఉన్నాయి.

**భారీగా పట్టు కోల్పోయిన బీఆర్ఎస్**
దశాబ్ద కాలంగా పట్టణ ఓటర్లపై తిరుగులేని పట్టున్న బీఆర్ఎస్ ఈసారి భారీగా నష్టపోయింది. 90 శాతం మున్సిపల్ కౌన్సిళ్లపై నియంత్రణ కోల్పోవడం ఆ పార్టీకి పెద్ద దెబ్బ. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల కంటే, ప్రస్తుత ప్రభుత్వ గ్యారంటీలకే ప్రజలు ఆకర్షితులయ్యారని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, అల్ప ఆదాయ వర్గాలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదకరంగా మారింది. పార్టీ అంతర్గత విభేదాలు, బలమైన క్షేత్రస్థాయి సమన్వయం లోపించడం కూడా ఈ ఓటమికి కారణాలుగా కనిపిస్తున్నాయి.

# గణపతి అడవిలో లేరు

- బయట ఎక్కడో షెల్టర్ తీసుకుంటున్నడు
- ఇంకా అజ్ఞాతంలో ఉన్న 11 మంది మాతో చర్చలు జరుపుతున్నారు
- త్వరలోనే వారు కూడా బయటకు వస్తారు
- మావోయిస్టు ఉద్యమం ఆఖరి దశకు వచ్చింది
- మీడియాతో డీజీపీ శివధర్ రెడ్డి
- తెలంగాణ పోలీసులకు లొంగిపోయిన దేవ్ జీ, మల్లారెడ్డి, బడే చొక్కారావు, నూనె

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**



మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డి మంగళవారం తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిని డీజీపీ శివధర్ రెడ్డి మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత రెండేళ్లలో నలుగురు సీసీఎంలు, 16మంది ఎస్‌ఈఎంలు, 26మంది డివిజన్ కమిటీ సభ్యులు, సెక్రటరీలు.. 85 మంది ఏసీఎస్‌లు, 60 మంది పార్టీ సభ్యులు సహా మొత్తం 591 మంది జన జీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. తెలంగాణలో పుట్టి, పెరిగిన 11 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారన్న ఆయన వాళ్లలో కొంతమంది మాతో చర్చలు జరుపుతున్నట్లు వివరించారు. త్వరలోనే వారు కూడా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి ప్రస్తుతం అడవుల్లో లేరని తమకు సమాచారం ఉందన్నారు. ఆయన బయట ఎక్కడో షెల్టర్ తీసుకుంటున్నట్లు తెలిసిందన్నారు. పసునూరి నరహరి అలియాస్ సంతోశ్ ప్రస్తుతం జార్ఖండ్‌లో మావోయిస్టు పార్టీ టెక్నికల్ డిపార్ట్ మెంట్ ఇన్‌చార్జీగా ఉన్నారని, ముక్కిడి సాంబయ్య అలియాస్ సుదర్శన్ ఒడిశా స్టేట్ కమిటీ మెంబర్, శేఖర్ అలియాస్ మంగ్తు, జోడి రత్నాబాయ్ అలియాస్ సుజాత(గణపతి భార్య), నక్క సుశీల అలియాస్ రేలా, అనిల్ కుమార్ అలియాస్ భగత్ సింగ్, రంగబోయిన భాగ్య అలియాస్ రూపి, కాశిపోగు భవాని అలియాస్ సుగుణ, కుజం ఇరవల్ ఈ 11 మంది త్వరగా అజ్ఞాతం వీడి బయటకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో మొదలైన మావోయిస్టు ఉద్యమం ఆఖరి దశకు వచ్చిందన్నారు. ఈ పరిణామంతో ఆ పార్టీ అత్యున్నత స్థాయి సంస్థాగత నిర్మాణం, తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో చేరిపోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ నలుగురు అజ్ఞాతం వీడినట్లు తెలిపారు. వీరిపై ఉన్న మొత్తం 90 లక్షల నగదు రివార్డు డీడీ రూపంలో డీజీపీ అందజేశారు. మరోవైపు జన జీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టుల హక్కుల కాపాడేందుకు ప్రయత్నిస్తామన్న డీజీపీ అవసరమైతే వారి ప్రాణాలకు తమ ప్రాణాలు అడ్డు వేస్తామని ప్రకటించారు.

**రాజకీయాల్లోకి వస్తా : దేవ్ .జీ**
అజ్ఞాతం వీడిన తాను త్వరలోనే రాజకీయాల్లో వస్తానని మావోయిస్టు అగ్రనేత దేవ్ జీ వెల్లడించారు. మంగళవారం తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన ఆయన తాను ఏ పార్టీలో చేరుతానో ఇప్పటికిప్పుడే చెప్పలేనన్నారు. రాజకీయాలు మాట్లాడేందుకు ఇది వేదిక కాదన్న ఆయన త్వరలోనే పార్టీ జీవితంపై ప్రకటన చేస్తానన్నారు. అనారోగ్య కారణంతోనే తాను అజ్ఞాతం వీడానని స్పష్టం చేశారు.


**లొంగిపోయన మావోయిస్టులకు తెలంగాణ పునరావాస పథకం**
తిపిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ: సెంట్రల్ కమిటీ సభ్యుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడుపై రూ. 25లక్షల నగదు బహుమతి.

**మల్ల రాజి రెడ్డి ఎలియాస్ సంగ్రామ్:**
సెంట్రల్ కమిటీ సభ్యుడుపై రూ. 25లక్షల నగదు బహుమతి.

**బడే చొక్కా రావు ఎలియాస్ దామోదర్:**
స్టేట్ కమిటీ సభ్యుడుపై రూ.20లక్షల నగదు బహుమతి.

**నూనె నర్సింహ రెడ్డి ఎలియాస్ గంగన్న:**
స్టేట్ కమిటీ సభ్యుడుపైరూ.20లక్షల నగదు బహుమతి.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90లక్షలు నగదు బహుమతిని డిమాండ్ డ్రాఫ్ట్/చెక్కుల రూపంలో చెల్లించనున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తారు.



# పసికందును కట్టెల పొయ్యిలో వేసి హత్య

- దుండిగల్ పరిధిలో దారుణం
- తల్లిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ముద్ర, కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి బౌరంపేటలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. రెండు నెలల పసికందును కన్న తల్లే కట్టెల పొయ్యిలో వేసి హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మమత, రాజేందర్ దంపతులు కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చారు. బౌరంపేటలోని సానరెల్లి అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా, కూలీలుగా పనిచేస్తున్నారు. వీరికి సూర్య అనే రెండు నెలల బాబు ఉన్నాడు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో శిశువు ఏడుస్తుండడంతో తల్లి అతని నోటిలో గుడ్డలు కుక్కి, కట్టెల పొయ్యిలో వేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానసిక ఒత్తిడి కారణమా, లేక కుటుంబ కలహాల నేపథ్యంలోనా ఈ ఘటన చోటుచేసుకుందన్న అంశంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





# మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి

**ముద్ర, కూకట్‌పల్లి :**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్2లో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హామీ ఇచ్చారు. మంగళవారం కాలనీ వాసులు వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో ఆయనను కలిసి, తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని పౌర సమస్యలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి అలాగే సంబంధిత అధికారుల వద్దకు తీసుకువెళ్లి, పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
25.02.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**

సమయపాలన
ప్రతి రోజు చదువుకు ఒక టైమ్‌టేబుల్ తయారు చేసుకుని దానిని కచ్చితంగా పాటించాలి. చివరి నిమిషం చదువు తగ్గించాలి.



## అధికారం శాశ్వతం కాదు

- **రేవంత్ ఈ రోజు నీది.. రేపు మాది**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**ముద్ర, ఆదిలాబాద్ :**

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నేళ్లు అధికారంలో ఉన్నా ఏదో ఒక రోజు గద్దె దిగాల్సిందేనన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆదిలాబాద్ జైల్లో బాల్క సుమన్ ను పరామర్శించిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. బీజేపీ,కాంగ్రెస్ లు మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడి... బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికీ పలు మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించిందన్నారు. కాంగ్రెస్ ఏడు స్థానాల్లో గెలిచినా అధికార దాహంతో సీఎం,మంత్రి వివేక్ సూచనలకు అనుగుణంగా అధికారులు తొత్తులుగా మారి ప్రజా తీర్పును అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు మహిళా కౌన్సిలర్లపై కాంగ్రెస్ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి వివేక్ స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రయత్నం చేస్తే ఉల్టా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను జైల్లో ఉంచారన్న కేటీఆర్.. అదే మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. స్పష్టమైన మెజారిటీ వచ్చినా ఆ మెజారిటీని అపహాస్యం చేసే విధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రయత్నం చేసిన తమ కార్యకర్తలపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. రూ.3 కోట్ల ఆఫర్ ఇచ్చినా తమ కౌన్సిలర్లు లొంగలేదన్నారు. గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల డబ్బులు తన అయ్యా సొమ్మా అని ప్రశ్నించారు. రైతులకు రైతు బంధు కోసం డబ్బులు లేవు గానీ, గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు ఇచ్చేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న,ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, ప్రశాంత్ రెడ్డి, పల్లె రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద, గంగుల కమలాకర్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు.



## ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలకు 5 నిమిషాల 'లేట్ ఎంట్రీ' సడలింపు

- **పరీక్ష ప్రారంభం తర్వాత 5 నిమిషాల వరకు అనుమతి**
- **విద్యార్థులకు ఉపశమనం.. కఠిన నిబంధనలలో మార్పు**
- **పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు సీఎస్ ఆదేశాలు**
- **కేంద్రాల్లో సీసీటీవీలు, మెడికల్ సదుపాయాలు తప్పనిసరి**
- **అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు హెచ్చరిక**
- **జిల్లా కలెక్టర్లు, ఎస్.పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ రామకృష్ణరావు**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్రంలో జరగనున్న ఇంటర్మీడియట్ , పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు వెల్లడించారు. ఈసారి నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ నేటి నుం,చి ఇంటర్, మార్చి 14 నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని చెప్పారు. ఈ పరీక్షలు ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్న ఆయన గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్ట్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ కేంద్రంలో ఒక ఏ.ఎన్.ఎం, ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదే విధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలోనైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా క్యూ ఆర్ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. ఈసారి మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు పాల్గొన్నారు.

## యాదగిరీషునికి జగన్మోహిని అలంకరణ

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

యాదగిరీషుడు జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ స్వామివారిని జగన్మోహిని అలంకార శేవలో అలంకరించి భక్తుల దర్శనార్థం తిరు వీధులలో ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కార్యనిర్వహణాధికారి జె.భవానీ శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహామూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు ఎం.హనుమంతరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు



పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

**జగన్మోహిని అలంకార శేవ ప్రత్యేకత**

శ్రీరసాగర మదనవేళ అమృతము ఉద్భవించగా రాక్షసులకు అందజేయకుండుటకై శ్రీ మహా విష్ణువు దరించిన రూపము జగన్మోహనాకార జగన్మోహిని రూపము. శ్రీ స్వామి వారు జగన్మోహినిగా అవతరించిన వేళలో పక్కనే ఉన్న శ్రీదేవి, భూదేవిలు ఎవరా ఈ సౌందర్య రాశి అని అసూయపడినట్లుగా పోతన భాగవతం పేర్కొనుచున్నది. తళుకు బెళుకుల నడకల హొయలు కంటి సౌందర్యంచే పరవశింపచేయు దివ్యాకృతిని కలిగి తమోగుణం ప్రధానంగా గల రాక్షసుల భారి నుండి అమృత బాండమును దేవతలకు అందించుట జగన్నాటక సూత్రధారి కల్పించిన అపూర్వ సన్నివేశము ఈ జగన్మోహిని రూపము. "ఏతత్ రూపం తత్ కళ్యాణ తమం పశ్యామి" అని సకల చరాచర జగత్తు అంతా జగన్మోహిని సౌందర్యాన్ని దర్శించి పరవశించిన తీరు ఎంతో ప్రస్తుతింపబడినది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు తమ సర్వావయవ సంపద చేత లోకములన్నింటినీ సమ్మోహన పరుచుట ఈ జగన్మోహిని అలంకారములో ఆనందింపచేయుచూ ప్రత్యేకమైయున్నది.

**ఎదుర్కోలు మహోత్సవం**

మంగళవారం సాయంకాలం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరము రాత్రి శ్రీ స్వామివారిని "అశ్వవాహనశేవ" లో అలంకరించి ఎదుర్కోలు మహోత్సవంను ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించెదరు. బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామి వారు అశ్వ వాహనారూఢుడై విచ్చేయుట జీవుల చంచల స్వభావాన్ని దానిని తానే నియంత్రించగలనని అశ్వ వాహనంపై విచ్చేసి భక్తకోటిని రక్షించి అనుగ్రహించుట ప్రత్యేకమైనది.

## తహాశీల్దార్లకు అడ్‌హాక్ ప్రమోషన్లు ఇవ్వండి

- **సీఎం రేవంత్ కు రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ వినతి**
- **రెవెన్యూ శాఖలో 150 మంది తహశీల్దార్లు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, భూసంబంధిత సమస్యల పరిష్కారం, విపత్తు నిర్వహణ, ఎన్నికల నిర్వహణ వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్న తహశీల్దార్లకు అడ్‌హాక్ ప్రమోషన్లు మంజూరు చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర రెవెన్యూ శాఖలో సుమారు 150 మంది తహశీల్దార్లు 10 నుంచి 12 సంవత్సరాలకు పైగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నరని, పదోన్నతులు నిలిచిపోవడంతో శాఖలో దిగువ స్థాయి అధికారుల ప్రమోషన్లు కూడా స్థబ్దతకు గురయ్యాయని సీఎంకు వివరించింది. ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి ప్రతినిధి బృందం మంగళవారం సీఎంను హైదరాబాద్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించింది. టీఈజేఏసీ నాయకులతో కూడిన ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం సమగ్ర ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలనే నిర్ణయానికి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఆరోగ్య ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో దాదాపు 632 మంది ఔట్‌సోర్సింగ్ ఆపరేటర్లు గత 20 ఏండ్లుగా సేవలందిస్తున్నారని వివరించింది. భూసంబంధిత రికార్డుల నిర్వహణ, ధరణి వ్యవస్థలో డేటా నమోదు, ప్రజా సేవల అందజేత వంటి కీలక పనులను నిర్వహిస్తున్నారని తెలిపింది. 2026 మార్చి 31 తర్వాత వీరిని కొనసాగించరాదనే ఆదేశాలు తీవ్ర ఆందోళనకు దారి తీశాయన్న ట్రెసా... శాఖలో ఉన్న ఖాళీల దృష్ట్యా వీరి సేవలను కొనసాగించాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్నరని తెలిపింది. పెరుగుతున్న జీవన వ్యయం నేపథ్యంలో వేతన సవరణను త్వరితగతిన అమలు చేయడం ద్వారా లక్షలాది ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఊరట కలిగించవచ్చని ట్రెసా పేర్కొంది. కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రమణ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి

- **ఉద్యోగులు, పింఛనుదారులకు ఆరోగ్య, బీమా పథకాలు వరం**
- **సీఎం, మంత్రి దామోదరను కలిసిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి కితాబిచ్చారు. బీమాతో కూడిన ఆరోగ్య పథకం అమలు అనేది రాష్ట్రంలోని ఉద్యోగులకు గొప్ప వరం అన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఉద్యోగులకు అన్ని రకాలుగా దోహద పడేలా ఆదర్శవంతమైన ఆరోగ్య, బీమా పథకాలను ప్రకటించడం హర్షనీయమన్నారు. జేఏసీలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు మంగళవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహలను వేర్వేరుగా కలిసి రెండు కొత్త ఆరోగ్య, బీమా పథకాలను అమలు చేసేందుకు మంత్రి వర్గం ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం రూ.1.20 కోట్ల ప్రమాద బీమాను వర్తింపజేయడం సాహసమన్నారు. రూ.1,056 కోట్ల మూల నిధితో ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకం అమలు కూడా మంత్రివర్గ ఆమోదం తెలుపడం చాలా గొప్ప నిర్ణయంగా పేర్కొన్నారు. 652 గుర్తింపు పొందిన ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులలో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలను పొందే విధంగా వెసులుబాటు కల్పించిందన్నారు. దీనికంతటికి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కృషి ఫలితమేనన్నారు. ఉద్యోగులందరికీ నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలుతో పాటు అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులను కూడా అందించనున్నట్టుగా మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ఈ ప్రక్రియను చేపట్టి నెలలోపే పూర్తి చేయనున్నట్టుగా తెలిపారని లచ్చిరెడ్డి చెప్పారు. కార్యక్రమంలో ఉద్యోగుల జేఏసీ నాయకులు కె. రామకృష్ణ(డిప్యూటీ కలెక్టర్ల సంఘం), ఎస్. రాములు, రమేష్ పాక, సీహెచ్.శ్రీనివాస్,(తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్), బాణాల రాంరెడ్డి, వి.భిక్షం(తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్), డా.నిర్మల, ఎల్.దశరథ్(టీజీసీపీఎస్ఈయూ), గరికె ఉపేందర్‌రావు(జీపీఏ), సుగంధిని(హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌డబ్ల్యూ), భూమేష్, సునీల్ పాల్గొన్నారు.

## పరీక్ష రాసే విద్యార్థులు కోరిన చోట బస్సులు ఆపండి

**ముద్ర, హైదరాబాద్ :**

పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పదో తరగతి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు చూపిస్తే కోరిన చోట బస్సు ఆపేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు జరగనుండటంతో.. పరీక్షల సమయంలో అదనంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నట్టు ఆర్టీసీ అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో స్టాప్ లేకున్నా.. కోరిన చోట బస్సులు ఆపి విద్యార్థులను దింపేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## స్వచ్ఛ గోదావరి లక్ష్యం

- **గోదావరి పవిత్రను కాపాడే మొదటి ప్రయత్నం**
- **పార్టీలకు అతీతంగా ముందుకు రావాలి**
- **మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
- **ఈనెల 27న పుష్కర ఏర్పాట్లపై ధర్మపురికి ప్రతినిధులు**



**ముద్ర, ధర్మపురి:**

గోదావరి నది పవిత్రతను కాపాడాలనే లక్ష్యంతో 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమాన్ని తీసుకున్నామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాము తీసుకున్న ఈ నిర్ణయానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించి గోదావరి పవిత్రతను కాపాడే బాధ్యతలో భాగస్వాములు కావాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మపురి మున్సిపాలిటీకి కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి గోదావరి తీరంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గోదావరి పవిత్రత కోసం స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు ముందుకు వచ్చి ప్రతిరోజు స్వచ్ఛ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి కోరారు. గోదావరి పవిత్రతను కాపాడడానికి భక్తులు సైతం సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

**27న కన్సల్టెన్సీ ప్రతినిధులు:**

2027 జూన్ లో జరిగే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఇప్పటి నుండి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురిలో చేపట్టే అభివృద్ధి పనుల అంచనాలు తయారు చేయడానికి ఈనెల 27న ప్రభుత్వం నియమించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు వస్తున్నారని మంత్రి తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అనేక సంవత్సరాలుగా ధర్మపురి బ్రాహ్మణులు, అగ్రహారం పెద్దలు తమ అమూల్యమైన సలహా సలహాలు, సూచనలు అందించాలని మంత్రి కోరారు. డ్రైనేజీ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి లోని డంపింగ్ యార్డ్ సమస్యకు ఒక పరిష్కారం త్వరలోనే చూపిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ మంత్రి అందించిన స్ఫూర్తితోనే తాము 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మొదటి రోజు సుమారు 100 మంది స్వచ్ఛందంగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, ధర్మపురి ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ తో పాటు మున్సిపల్ కమిషనర్, ధర్మపురి తహసీల్దార్ తోపాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
25.02.2026 బుధవారం, హైదరాబాద్

# 4 వేదిక
Peoples Voice

మీ 'ముద్ర' వేయండి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్‌గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com



## ఊరు భవిష్యత్తు పునాదులు

ఊరి మధ్య నిలిచిన లైబ్రరీ
గ్రామానికి గౌరవ చిహ్నం
పిల్లల కలలకు పునాది వేసే
అది భవిష్యత్తుకు బలమైన నిలయం

పేదవాడైనా, ధనవంతుడైనా
అందరికీ సమానమైన అవకాశం
పుస్తకమే స్నేహితుడై ఉంటే
జీవితం మారుతుంది సాక్షాత్కారం

ఊరి అభివృద్ధి యువత చేతుల్లో
యువత అభివృద్ధి లైబ్రరీలో
ఈ రెండు కలిసినప్పుడు
సమాజం నిలుస్తుంది శిఖరాల్లో

ఊరు ఎదగాలంటే చదువు పెరగాలి
చదువు పెరగాలి అంటే లైబ్రరీ రావాలి
ప్రతి ఊరికి జ్ఞాన మందిరం నిర్మిద్దాం
మన భవిష్యత్తును మనమే వెలిగిద్దాం

"పుస్తకం ఒక మనిషిని మార్చుతుంది,
లైబ్రరీ ఒక ఊరిని మార్చుతుంది"..



బోనాసి రేణుక
మండేలగూడెం

# పెళ్లి మంటపం ఘనం... కానీ మనుషులు స్క్రీన్ మీదే



రామ్ నారిపెద్ది
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

భారతీయ పెళ్లిళ్లు అనేవి ఎప్పుడూ ఇద్దరి వ్యక్తుల కలయిక మాత్రమే కాదు——అవి రెండు కుటుంబాలు, సంప్రదాయాలు, సమాజం కలిసే ఒక పెద్ద సంబరం. ఒక పెళ్లి అంటే మనం చిన్నప్పటి నుంచి చూసింది—— ఇంటి ముందర పెళ్లి పందిరి, కాంతులతో మెరిసే వీధి, బంధువుల రాకపోకలు, అమ్మ కళ్లలో ఆనందం, నాన్న ముఖంలో బాధ్యత గంభీరత. పెళ్లి అనేది ఇద్దరి జీవితాల కలయిక మాత్రమే కాదు; రెండు కుటుంబాల గుండెల్లో నాటుకుపోయిన ఒక కల.

కానీ ఇప్పుడు ఆ కలలపై ఒక కొత్త నీడ పడింది. అమెరికాలో పనిచేస్తున్న వేలాది మంది భారతీయ యువతకు పెళ్లి ఒక సంతోషకరమైన నిర్ణయం కంటే ముందుగా ఒక లెక్క చూపు అయింది. "ఇప్పుడు భారత్‌కు వెళ్తే తిరిగి అమెరికాకు రాగలమా?" అనే ప్రశ్నే ముందుగా నిలుస్తోంది. ముఖ్యంగా H1B visa వంటి వీసాలపై ఆధారపడిన జీవితాల్లో ఈ అనిశ్చితి మరింత తీవ్రంగా అనిపిస్తోంది.

వీసా స్టాంపింగ్ ఆలస్యం. స్లాట్ కోసం నెలల తరబడి వేచి ఉండాలి. విధానాల్లో స్పష్టత లేదు. ఒక చిన్న తప్పు జరిగితే ఉద్యోగం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఈ భయం ఒక తరం కలల్ని మౌనంగా కుదిస్తోంది.

ఒకప్పుడు మూడు రోజుల పెళ్లి సంబరం- మెహందీ, సంగీత్, బారాత్- ఇప్పుడు ఒక చిన్న హాల్‌లో, లేక కోర్ట్‌లో, కొద్దిమంది స్నేహితుల మధ్య ముగిసిపోతుంది. ఆ క్షణంలో పెళ్లి జరుగుతోంది. కానీ ఇంటి ఆవరణలో మిస్సవుతున్న నవ్వులు ఎవరికీ వినిపించవు.



"నా కూతురికి ఘనంగా కన్యాదానం చేయాలి" అని అనుకున్న తండ్రి, ఆ క్షణాన్ని ఫోన్ స్క్రీన్ మీద చూస్తున్నాడు. "నా కొడుకి పెళ్లిలో బంధువులందరినీ పిలవాలి" అనుకున్న తల్లి, జూమ్ కాల్‌లో చిరునవ్వుతో కూర్చుంది. బయటకు ఆనందం. లోపల మాత్రం ఒక చిన్న చీలిక. ఇది కార్యక్రమాన్ని మిస్ అవ్వడం మాత్రమే కాదు. ఇది ఒక జీవిత ఘట్టాన్ని ప్రత్యక్షంగా అనుభవించలేకపోవడం.

ఇక్కడే అసలు కథ మొదలవుతుంది. తల్లిదండ్రుల కలలు.

అమెరికాలో ఉన్న యువతకు కూడా బాధ తక్కువ కాదు. వాళ్లు బయటకు చెప్పరు. ఎందుకంటే వాళ్లు తెలుసు- తల్లిదండ్రులు ఇప్పటికే బాధపడుతున్నారు. "మేము బాగున్నాం" అని చెప్పే ప్రతి వాక్యంలో ఒక అణచివేసిన భావోద్వేగం దాగి ఉంటుంది. పెళ్లి ముందు అమ్మతో షాపింగ్ చేయడం, నాన్నతో అతిథుల జాబితా తయారు చేయడం, బంధువుల అల్లరి- ఇవి అన్నీ ఒక కలలా మిగిలిపోతాయి.

పెళ్లి రోజు కూడా ఒక చిన్న వెలితి ఉంటుంది. పెద్దల ఆశీర్వాదాలు లేకపోవడం మనసులో ఓ ఖాళీని మిగులుస్తుంది. సోషల్ మీడియాలో సంప్రదాయ పెళ్లి ఫోటోలు చూసినప్పుడు, ఒక ప్రశ్న తలెత్తుతుంది-"ఇది ఇంట్లో జరిగి ఉంటే ఎలా ఉండేది?"

కొంతమంది తరువాత భారత్‌కు వచ్చి రిసెప్షన్ చేస్తారు. ఆచారాలు మళ్లీ నిర్వహిస్తారు. కానీ మనసులో మాత్రం తెలుసు- ఆ అసలు క్షణం తిరిగి రాదు. ఇది ఎవరి తప్పు కాదు. ఇది కాలం తీరు. గ్లోబలైజేషన్ కథలో ఒక నిశ్శబ్ద అధ్యాయం.

ఉద్యోగ భద్రత కోసం, స్థిరత్వం కోసం, ఒక తరం తమ జీవితంలోని అతిపెద్ద సంబరాన్ని చిన్నదిగా చేసుకుంటోంది. పెళ్లివాయిద్యాల స్థానంలో మౌన వేదనతో కూడుకున్న నిశ్శబ్ధాన్ని ఎంచుకుంటోంది.

అయితేనేం- ప్రతి వీడియో కాల్ వెనుక ఒక ఆశ ఉంటుంది. ప్రతి అమెరికా పెళ్లి వెనుక ఒక కల ఉంటుంది. "ఎప్పుడో ఒకరోజు, మిస్ అయిన ఆ సంబరాలను మళ్లీ జరుపుకుంటాం" అనే నమ్మకం ఉంటుంది. బహుశా పెళ్లి మంటపం చిన్నదై ఉండొచ్చు. కానీ ఆ ప్రేమ, ఆ ఆశ- ఇంకా పెద్దగానే ఉంది.

విధానాల లోపం: వీసా స్టాంపింగ్ ఆలస్యం, స్లాట్ల కోసం నెలల తరబడి వేచి ఉండటం, మరియు విధానాల్లో స్పష్టత లేకపోవడం ప్రధాన సమస్యలుగా మారాయి.

ఒక చిన్న తప్పు జరిగితే ఉద్యోగం ప్రమాదంలో పడే అవకాశం ఉండటంతో, ఈ భయం ఒక తరం కలల్ని మౌనంగా కుదిస్తోంది.

**మంటపం నుండి జూమ్ కాల్ వరకు**

ఒకప్పుడు మూడు రోజుల పెళ్లి సంబరం- మెహందీ, సంగీత్, బారాత్-ఇప్పుడు ఒక చిన్న హాల్‌లో, లేక కోర్ట్‌లో, కొద్దిమంది స్నేహితుల మధ్య ముగిసిపోతుంది. "నా కూతురికి ఘనంగా కన్యాదానం చేయాలి" అని అనుకున్న తండ్రి, ఆ క్షణాన్ని ఫోన్ స్క్రీన్ మీద చూస్తున్నాడు.

తల్లిదండ్రులు జూమ్ కాల్‌లో చిరునవ్వుతో కూర్చున్నా, లోపల మాత్రం ఒక జీవిత ఘట్టాన్ని ప్రత్యక్షంగా అనుభవించలేకపోయామనే ఒక చిన్న చీలిక ఉంటుంది. అమెరికాలో ఉన్న యువత కూడా ఈ వెలితిని అనుభవిస్తారు, కానీ తల్లిదండ్రులు బాధపడతారని బయటకు చెప్పరు.

ఇది ఎవరి తప్పు కాదు; గ్లోబలైజేషన్ కథలో ఒక నిశ్శబ్ద అధ్యాయం. ఉద్యోగ భద్రత కోసం, స్థిరత్వం కోసం ఒక తరం తమ జీవితంలోని అతి పెద్ద సంబరాన్ని చిన్నదిగా చేసుకుంటోంది. అయితే, ప్రతి వీడియో కాల్ వెనుక "ఎప్పుడో ఒకరోజు, మిస్ అయిన ఆ సంబరాలను మళ్లీ జరుపుకుంటాం" అనే నమ్మకం, ఆశ ఇంకా పెద్దగానే ఉంది.

---

న_కలం

# మోదీ ఇజ్రాయెల్ టూర్.. వ్యూహాత్మక మలుపు



ఫిబ్రవరి 25, 26 తేదీల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌కు రెండురోజుల పర్యటన చేస్తున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఈ సందర్భం భారత-ఇజ్రాయెల్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ పర్యటనను యూదు సంస్థల సదస్సులో ప్రకటించారు. మోదీ రెండు రోజులు ఇజ్రాయెల్‌లో ఉంటారు. తనకు మంచి మిత్రుడు అని చెప్పుకునే ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహుతో భేటీ కానున్నారు. మోదీ కూడా నెతన్యాహుతో ఉన్న సత్సంబంధాలను దాచుకోలేదు. వ్యవసాయ రంగంలో సహకారం. వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో కోఆపరేషన్, ఏఐలో సహకారం. సెక్యూరిటీ విషయంలో పరికరాల ఎగుమతి విషయంలో చర్చలు జరుగుతాయి.

**ద్వైపాక్షిక చర్చలు**

మోదీ-నెతన్యాహు భేటీలో వ్యవసాయ సహకారం, నీటి నిర్వహణ, ఏఐ, సెక్యూరిటీ పరికరాల ఎగుమతులు ప్రధానాంశాలు. ఆపరేషన్ సిందూర్‌లో ఇజ్రాయెల్ డ్రోన్ సాంకేతికత సహాయం అందించడం రెండు దేశాల మధ్య విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో (క్నెసెట్) ప్రసంగం చేయనున్నారు.

**హెగ్జాగాన్ ఆఫ్ అలయన్స్**

నెతన్యాహు ప్రతిపాదించిన హెగ్జాగాన్ ఆఫ్ అలయన్స్ (ఆరు ముఖాల వ్యూహం)లో భారత్, ఇజ్రాయెల్, గ్రీస్, సైప్రస్ కీలకం. ఒక ఆఫ్రికన్, ఒక అరబ్ దేశాలు చేరనున్నాయి. తుర్కీ, అజర్‌బైజాన్‌కు చెక్‌గా గ్రీస్-సైప్రస్‌ను చేర్చారు. ఇది భద్రతా, ఆర్థిక, రణనీతి సహకారాన్ని పెంచుతుంది.

**ప్రాంతీయ సవాళ్లు**

షియా రాడికల్ కూటమి (ఇరాన్, హమాస్, హెజ్బుల్లా, హౌతీలు) మధ్యప్రాశాంతికి ముప్పు. రాడికల్ సున్నీ కూటమి (సౌదీ, తుర్కీ, పాకిస్తాన్ అనుమానం) ఇజ్రాయెల్‌పై ప్రభావం చూపుతోంది. ఇరాన్ యుద్ధాలు, గల్ఫ్ ఉద్రిక్తతలు ఇండియా-మిడిల్ ఈస్ట్ కారిడార్‌ను ఆలస్యం చేశాయి. తాజా హెగ్జాగాన్ అలయన్స్‌తో భద్రత పెరుగుతుందని భావిస్తున్నారు.

ఈ పర్యటన భారత్‌ను మిడిల్ ఈస్ట్ వ్యూహాల్లో కీలక భాగస్వామిగా నిలబెడుతుంది. హెగ్జాగాన్ కూటమి షియా-సున్నీ ముప్పులకు బలమైన సమాధానం. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం కొత్త అవకాశాలు తెరుస్తాయి.

# నిజాం వ్యతిరేక పోరాటయోధుడు కాటం లక్ష్మీనారాయణ



సుధాకర్.ఏ.వి
రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
స్టేట్ టీచర్స్ యూనియన్
తెలంగాణ స్టేట్ (STUTS)
9000674747

ధృడ సంకల్పానికి, కార్యసాధనకు మారుపేరు, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎంతటి వారినైనా ధిక్కరించే ధైర్యం, నిష్కళంక దేశభక్తుడు, సంఘ సంస్కర్త కాటం లక్ష్మీనారాయణ. రంగారెడ్డి జిల్లా శంషాబాదులో, లక్ష్మయ్య, సత్తెమ్మ దంపతులకు 1924 సెప్టెంబరు 19 న జన్మించాడు.ఇతని తాత కాటం నారాయణ స్థానిక జమీందారుల అకృత్యాలను ఎదిరించిన ధైర్యవంతుడు. తాత పేరుతో పాటు ధైర్య సాహసాలు కూడా మనమనికి వచ్చాయి.1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు ప్రారంభించగా నైజాము పోలీసులు లాటీలు ఝుళిపించారు. అక్కడే కాటం లక్ష్మినారాయణ సత్యాగ్రహానికి మద్దతుగా నినాదాలు చేయగా పోలీసులు బూర్గుల రామకృష్ణారావుని, లక్ష్మీనారాయణని అరెస్ట్ చేశారు.అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది.అప్పటి నుండి లక్ష్మినారాయణ బూర్గుల రామకృష్ణారావు, లను గురువుగా బావించాడు. పోలీసులు లక్ష్మినారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచారు.ఆ జైల్లో స్థానిక నాయకులెందరో ఉన్నారు. అక్కడే వారి అనుభవాలను తెలుసుకున్నాడు. అతనికి జైలు జీవితం చాల మంచి పాఠాలను నేర్పింది. బయటకు వచ్చిన లక్ష్మినారాయణ న్యాయవిద్య పూర్తి చేసి బూర్గుల ,మందుముల రామచంద్ర రావు ల వద్ద

జూనియర్ లాయర్ గా చేరారు. వారికి చేదోడు వాదోడుగా వుంటూ, అన్ని కార్యకలాపాలలో క్రియాశీలక పాత్ర పోషించాడు. లక్ష్మి నారాయణ రాజకీయ కార్యకలాపాలే గాక ఆనాటి సామాజికి సమస్యలలో కూడా పాలు పంచుకున్నాడు. నిజాం ప్రభుత్వ ఆజ్ఞలను దిక్కరించి హిందీ పాఠశాలను స్థాపించాడు. ఖాదీ వ్యాప్తి, దళిత జనోద్ధరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాడు. ఆచార్య రంగా ప్రేరణతో 1945లో లక్ష్మినారాయణ హైదరాబాదు యువజన కాంగ్రెసు స్థాపించి తాను ప్రదాన కార్యదర్శిగా పనిచేశారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది,కాని నైజాము స్టేటులో విముక్తి లభించలేదు. బూర్గుల వారు,కాటం వారు ఈ విషయాన్ని ప్రపంచ నాయకుల దృష్టికి తీసుకురావాలని వారి సహకారాన్ని



కోరాలని 1947 ఆగస్టు 15 న బూర్గులవారితో కలిసి మద్రాసు చేరి రష్యా, అమెరికా, ఫ్రాన్సు వంటి దేశాలకు టెలిగ్రాములు ఇచ్చారు. కాని వారు తిరిగి హైదరాబాదులో అడుగు పెట్టగానే నైజాము పోలీసులు వారి అరెస్టు చేశారు. కొండా వెంకట రంగారెడ్డికి లక్ష్మినారాయణ అంటే చాల ఇష్టం. అతను జైల్లో వున్నప్పుడు లక్ష్మినారాయణకు కుటుంబ పోషణకు నెలకు పదిహేను రూపాయలనిచ్చే వారట. ఇలా లక్ష్మినారాయణకు ఆనాటి ప్రముఖులందరితో మంచి పరిచయాలుండేవి. 1947 మే 11 న పెళ్ళి చేసుకొన్న లక్ష్మినారాయణ నాలుగు నెలలకే మళ్లీ అరెస్ట్ అయ్యాడు. ఇలా లక్ష్మి నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం ,అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యంగా మారింది.

నైజాం స్టేట్ భారతదేశంలో విలీనం తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు., లక్ష్మినారాయణ రాజకీయ పదవులకు పాకులాడలేదు. ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో "జనత" పేరుతో ఒక పత్రికను ప్రారంబించాడు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయబుల్లా ఖాన్ తో కలిసి పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం అతనికి బాగా ఉపకరించింది. అంతేకాక రైతుల సమస్యల పరిష్కారానికి 1952లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు." తెలుగు భూమి" అనే మరొ పత్రికను 1969లో ప్రారంబించారు. 1969 నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సమైక్య వాదిగా తన గళాన్ని వినిపించారు. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు అకాడమి లాగ హిందీ అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షులయ్యారు.1968లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని తీర్పునివ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగ సాక్షాత్తు ప్రధానమంత్రి ఇందిరా గాంధి కూడా తరలి వచ్చారు. లక్ష్మి నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి.

స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మి నారాయణ. స్వతంత్ర భారత్ లో ఈ అవకాశాన్ని అందరు వినియోగించు కుంటున్నా.... నైజాము స్టేటు లోని యోధులకు ఆ అవకాశం రాలేదు. వీరికి కూడా ఆ అవకాశం రావాలని లక్ష్మినారాయణ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. కేంద్రం దానికి అంగీకరించలేదు. దాంతో లక్ష్మినారాయణ " తెలంగాణ సమర యోధుని సత్యాగ్రహం" అని రాసిన ఒక అట్టను మెడలో తగిలించు కొని ప్రధాని ఇంటి ముందు నిరాహార దీక్ష చేసారు. ఈ విషయాన్ని ఢిల్లీ పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. దాంతొ ఇందిరాగాంధి లక్ష్మిణాయణను పిలిపించి కారణం అడగగా......, దానికి లక్ష్మి నారాయణ " సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను మీరు గుర్తించక పోవడాన్ని మేము అవమానంగా భావిస్తున్నాము. బ్రిటిష్ ఆంధ్ర స్వాతంత్ర్య యోధులు ఒక బ్రిటిష్ వారితోనె పోరాడారు. కాని సంస్థాన లోని యోధులు అటు సంస్థానాధీశులతోను, ఇటు బ్రిటిష్ వారితోను పోరాడారు. 15 ఆగస్టు మాకు స్వాతంత్ర్య దినం కాదా? హైదరాబాదు విముక్తి జరిగిన సెప్టెంబరు 17 ను స్వాతంత్ర్య దినంగా జరుపుకోమంటారా? ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రజలే కాదు పలు సంస్థానాల ప్రజలు భారతీయులు కారా? అవునా? కాదా? ముందు ఇది తేల్చండి?" అని సూటిగా, ధైర్యంగా ఇందిరా గాంధిని ప్రశ్నించి యోధుడు లక్ష్మి నారాయణ. దాంతో సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభించింది. ఈ యోధుడు సాధించిన అతి పెద్ద ఘన కార్యం.

హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించడం. ఆ విధంగా వచ్చిందే మాణిక్య రావు గారి 844 పేజీల హైదరబాదు స్వాతంత్ర సమర చరిత్ర. ఇది ఇప్పటికీ ప్రామాణిక గ్రంథం. దాన్ని అప్పటి భారత రాష్ట్రపతి జైల్ సింగ్ చేత ఆవిష్కరింప జేసారు. పి.వి.నరసింహ రావు, టి.అంజయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి,భవనం వెంకట్రామరెడ్డి, ఈ నలుగురు ముఖ్య మంత్రులతో ఒక పెద్ద సభను నిర్వహించారు. ఇతను నిర్వహించిన సభలకు ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, పీఠాధిపతులు, స్వాతంత్ర సమర యోధులు,దలైలామ వంటి వారు కూడా పాల్గొనే వారు. తన స్వంతానికి ఏ మాత్రం పాటు పడక కేవలం ప్రజలకు,విలువల కొరకు ఎంతటి వారినైన ఎదిరించి ధైర్యంగా నిర్మొహమాటంగా నిలబడటం కాటం లక్ష్మినారాయణ గారి వ్యక్తిత్వం లోని ప్రధాన గుణం.ఆ మహాయోధుడు 2010 ఫిబ్రవరి 25 న తాను కొలిచే శ్రీకృష్ణునిలో ఐక్యమైపోయాడు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
25.02.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews

5

# దక్షిణ తెలంగాణ
హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్
Hyderabad, Rangareddy, Mahabubnagar

**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**

మోడల్ పేపర్లు ప్రాక్టీస్ గత సంవత్సరాల ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లు సాధన చేయాలి. ఇది పరీక్షలో సమయం ఎలా వినియోగించాలో నేర్పుతుంది.



## చోరీ మొబైల్ ఫోన్లు స్వాధీనం

**బాధితులకు అందజేత**

**ముద్ర, కూకట్‌పల్లి :** కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించడంలో నేర దర్యాప్తు బృందం విశేష ఫలితం సాధించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (సీఈఐఆర్) సహాయంతో స్వాధీనం చేసుకున్న 23 మొబైల్ ఫోన్లను మంగళవారం బాధితులకు అందజేశారు. కేపీహెచ్‌బీ ఏసీపీ ఇ.రవికిరణ్ రెడ్డి పర్యవేక్షణలో నేర దర్యాప్తు బృందం సభ్యులు గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న మొబైల్ చోరీ కేసులపై ప్రత్యేక దృష్టిసారించారు. సీఈఐఆర్ జాతీయ పోర్టల్ ద్వారా ఫోన్ల ఆచూకీని విజయవంతంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ. 4.50 లక్షలుగా అధికారులు తెలిపారు.



స్టేషన్ హౌస్ అధికారి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆయా ఫోన్లను యజమానులకు అప్పగించారు. పోయిందనుకున్న ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే www.ceir.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని, దీని వల్ల ఫోన్లను త్వరగా ట్రాక్ చేసే అవకాశం ఉంటుందని సూచించారు.

## సీఎం కప్ కరాటే విజేతలకు అభినందనలు

**ముద్ర, కూకట్‌పల్లి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ కరాటే పోటీల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు పతకాలు సాధించారు. మహమ్మద్ జుబేర్ (బంగారు పతకం), సిహెచ్. సంజయ్ (బంగారు పతకం), బిహెచ్. నమ్రత (కాంస్య పతకం) విజేతలు మంగళవారం హేమదుర్గా భవన్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో విజేతలు బండి రమేష్‌ను కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రమేష్ వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ అబ్దుల్ బాకీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా చూడాలి

**ముద్ర, శేరిలింగంపల్లి :** సైబరాబాద్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ సృజనను కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తీ అభివృద్ధికి కృషి చేస్తామని, తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, అధికారులు సైతం నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. వేసని కాలం సమీపిస్తున్నందున త్రాగునీటి కొరత, పారిశుద్ధ్యం తదితర ప్రజల కనీస అవసరాలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మున్సిపల్ చైర్మన్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం

**ముద్ర, పెబ్బేరు :** ఇటీవలే జరిగిన పెబ్బేరు మునిసిపాలిటీ ఎన్నికలలో కౌన్సిలర్ గా గెలిచి మున్సిపల్ చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి సర్పంచ్ సుజాత రాజశేఖర్, ఆధ్వర్యంలోఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన కూడా సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు భీరం రాజశేఖర్ రెడ్డి, ఎల్లస్వామి, మాజీ ఉపసర్పంచ్ మార్ల కురుమూర్తి, తిరుపతయ్య, గోవిందు, పరుశరం, కిరణ్, నారాయణ, వీరబ్రహ్మం, పరమేష్, శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ముద్ర, తాండూర్ :** తాండూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ ఇందిరమ్మ కాలనీలో తాండూర్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది మఠం చంద్రశేఖర్, న్యాయవాది జిలాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో ప్రతి వ్యక్తి కూడా చట్టం గురించి తెలుసుకోవాలని, ప్రజాస్వామ్య భారతదేశంలో ఎక్కడ అవినీతి, అన్యాయం, దోపిడి జరిగిన ప్రతి వ్యక్తికి ప్రశ్నించే అధికారం ఉందన్నారు. చట్టం ముందు ధనిక, బీద, తారతమ్యం లేకుండా అందరూ సమానులేనని, అందరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

- **దేశ రక్షణ.. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు ముందుండాలి**
- **ప్రతిష్టిత వ్యక్తుల సమావేశంలో జిల్లా సంఘచాలక్ ఉప్పలంచ మల్లికార్జున్**

**ముద్ర, నారాయణ పేట :** మంచి సేవా గుణం.. క్రమశిక్షణ.. దేశభక్తి.. వంటి లక్షణాలను వ్యక్తులలో కల్పించి వ్యక్తి నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని దేశ రక్షణ.. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ముందుండాలని జిల్లా సంఘచాలక్ ఉప్పలంచ మల్లికార్జున్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని షీలా గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ప్రతిష్టిత వ్యక్తుల సమావేశంలో ముఖ్యవక్త వసంతం వెంకటేష్ తో కలిసి హాజరై మల్లికార్జున్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ అంటేనే రాష్ట్రీయ స్వయంసేవక్ అని ఆర్ఎస్ఎస్ కు కులమత, ప్రాంతాలతో ఎలాంటి అనుబంధం ఉండదన్నారు. ఈ వర్గం వారైనా ఏ మతం వారైనా స్వచ్ఛందంగా ఆర్ఎస్ఎస్ లో చేరి దేశ రక్షణ సమాజ బాగు కోసం పనిచేయవచ్చన్నారు. తల్లి దండ్రులను గురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. మదన్ మోహన్ రెడ్డి, మ్యాడమ్ ప్రభాకర్, కన్నా శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెట్టెంపాడు లిఫ్ట్ పూర్తయ్యేనా...!

- **దశబ్దాలుగా సా..గుతున్న పనులు..**
- **ఎక్కడికక్కడే పెండింగ్ లో కాలువల పనులు**
- **నలుగురు ముఖ్య మంత్రులు మారినా ముందుకు సాగని లిఫ్ట్ పనులు**

**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి :** గద్వాల, అలంపూర్ నియోజకవర్గా ల్లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పనులు దశాబ్దాలు గడిచినా పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి వరద సమయంలో 21.425 టీఎంసీల నీటిని తరలించేందుకు చేపట్టిన నెట్టెంపాడు లిఫ్ట్ పనులు అరకొరగానే పూర్తిచేశారు. ధరూర్ మండలంలోని నెట్టెంపాడు, ఉప్పేరు గ్రామాల సమీపంలో ఈ లిఫ్ట్ ను నిర్మించారు. జూరాల నుంచి కాలువల ద్వారా నీటిని ఈ నెట్టెంపాడు లిఫ్ట్ వరకు చేరుస్తారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తారు. పంపింగ్ చేసిన నీరు కాలువల ద్వారా గూడెం దొడ్డి, ర్యాలంపాడు జాలాశయాలకు తరలిస్తారు. ఈ పనులన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ జలాశయాల నుంచి పంట పొలాలకు వెళ్లే కాలువల పనులు ఇప్పటికీ పెండింగ్లోనే ఉన్నాయి. ఈ కాలువల పనులు పూర్తవుతే గద్వాల నియోజకవర్గంలోని గట్టు, ధరూర్, మల్దకల్ మండలాలకు, అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ, ఇటిక్యాల మండలాలకు సాగునీరు అందుతుంది. ఈ రెండు నియోజకవర్గాల్లో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు



ఈ లిఫ్ట్ యొక్క ముఖ్య ఉదేశ్యం. లిఫ్ట్ పనులు, రెండు జలాశయాల నిర్మాణం పనులు పూర్తయినా కాలువల పనులు పెండింగ్లో ఉండడంతో నేటి వరకు 58 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోంది. కాలువల పనుల కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. భూసేకరణ చేపట్టడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది. ఈ లిఫ్ట్ ప్రారంభం నుంచి ఇంతవరకు నలుగురు ముఖ్య మంత్రులు మారినా ఈ కాలువల పనులు ముందుకు సాగక పోవడంతో లిఫ్ట్ నిర్మాణం పూర్తయినా ఉపయోగం లేకుండా పోయింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ లిఫ్ట్ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎంగా కిరణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నెట్టెంపాడు లిఫ్ట్ ప్రాంతం సందర్శించి కాలువల పనులు వెంటనే పూర్తి చేసి రెండు నియోజకవర్గాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించినా ఆచరణలో అమలు కాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) అధికారంలోకి వచ్చింది. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత నెట్టెంపాడు లిఫ్ట్ గురించి పట్టించుకోలేదు. పదేళ్ల కెసిఆర్ పాలనలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేసేందుకు ప్రయత్నం చేయలేదు. కొత్తగా పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ పనులు చేపట్టి పదేళ్ల లో ఈ ప్రాజెక్టు పనులు కూడా సాగదీశారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఆ ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండానే అధికారం కోల్పోయారు. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. జిల్లా కు చెందిన ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టారు. ఇక జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టు పనులు పరుగులు తీస్తాయని జిల్లా ప్రజలు ఆశతో ఎదురు చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటినా ఈ ప్రాజెక్టు పనులు ఎక్కడికక్కడే పడి ఉన్నాయి. ఇంకా మూడేళ్ళ సమయంలోనైనా ప్రాజెక్టులు పూర్తవుతాయో లేదో అని జిల్లా రైతాంగం ఎదురుచూస్తోంది. ఒక్క నెట్టెంపాడు లిఫ్ట్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చినా రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంది. కృష్ణ, తుంగభద్ర నదుల మధ్య ఉన్న ఈ రెండు నియోజకవర్గాలు సాగునీటి కోసం ఉద్యమించే దిశగా రైతులు అడుగులు వేస్తున్నారు.

**- గుడెం దొడ్డి రిజర్వాయర్..**

నెట్టెంపాడు లిఫ్ట్ నుంచి మోటార్ల ద్వారా పంపింగ్ చేసిన నీరు గూడెం దొడ్డి జలశయానికి చేరుతుంది.దీనిని ధరూర్ మండలంలోని గుడెం దొడ్డి గ్రామం వద్ద నిర్మించారు . దీని నీటి నిల్వ సామర్థ్యం ఒక టిఎంసి ఉంటుంది. ఈ రిజర్వాయర్ నీటి ద్వారా 62వేల ఎకరాలకు సాగునీటిని అందించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉదేశ్యం.

**- ర్యాలంపాడు రిజర్వాయర్..**

నెట్టెంపాడు లిఫ్ట్ కింద మరో జలశయాన్ని నిర్మించారు. ఇది కూడా ధరూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామం వద్ద నిర్మించారు. దీని నీటి నిల్వ సామర్థ్యం 2.3టిఎంసిలు. ఈ రిజర్వాయర్ నీటి ద్వారా 1.38లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తారు. ఈ రెండు రిజర్వాయర్ల మధ్య దూరం ఎనిమిది కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం ఈ రెండు జలాశయాలు నిర్మించి చాలా కాలం కావడంతో నిర్వహణ లేక పూర్తిస్థాయిలో నీరు నింపుతే లీకేజిల సమస్య అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ నెట్టెంపాడు ప్రాజెక్టు పై ప్రభుత్వం దృష్టి పెట్టి పూర్తి చేసినట్లుయితే నడిగడ్డ ప్రాంతం పచ్చని పైరులతో కళకళలాడే అవకాశముంది.

## బడ్జెట్ లో విద్యకు నిధులు కేటాయించాలి

- **తల్లుల కమిటీ జిల్లా అధ్యక్షులు బిస్మిల్లా బేగం**

**ముద్ర, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 20శాతం నిధులు కేటాయించాలని తల్లుల కమిటి, బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యాలయం వికారాబాద్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చిలో ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 20శాతం కేటాయించాలని తల్లుల కమిటి, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు మాట్లాడుతూ విద్యకు బడ్జెట్ కేటాయించడంలో గత ప్రభుత్వం మాదిరిగానే ఈ



ప్రభుత్వం కూడా కేటాయింపులను పరిశీలిస్తే పేద విద్యార్థులకు విద్య నందించడంలో ఎంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందో అర్థ మవుతుందని చెప్పారు. ఇప్పుడు కేటాయించిన 7.3శాతం నిధులు కేవలం జీతాలకే సరిపోతుందన్నారు. మదర్స్ కమిటి జిల్లా అధ్యక్షులు బిస్మిల్లా బేగం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం విద్యకు 20శాతం కేటాయించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా మదర్స్ కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ గత రెండేళ్ళుగా విద్యకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న ఏమాత్రం స్పందన లేదన్నారు. వచ్చే బడ్జెట్ లో కనీసం 20శాతం కేటాయించకుంటే తల్లిదండ్రులతో కలిసి ప్రత్యక్ష ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం వికారాబాద్ మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అంజమ్మ, పోచమ్మ,ప్రసన్న రాణి, సునీత, ఎంవి పౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, ఆశలత, దేవకుమారి, ఉమాదేవి, శ్రీలత, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## మానవ సంబంధాల కోసం ధార్మిక కార్యక్రమాలు

**ముద్ర, మల్కాజిగిరి :** రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునఃనిర్మాణం చేసి, నూతనంగా నిర్మించిన గర్భగుడిలో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీరామ పరివారం, శివుడు, నవగ్రహ విగ్రహాల పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలియుగమని భావించే ఈ కాలంలో కూడా ధర్మాన్ని కాపాడే మహోన్నత బాధ్యతను భుజాన వేసుకుని ముందుకు సాగుతున్న నిర్వాహకులను అభినందించారు. ప్రజలు తమకు ఉన్నా లేకపోయినా, ధర్మ పరిరక్షణ కోసం , మానవ సంబంధాల పరిరక్షణ కోసం ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. “ధర్మం నిలిస్తే సమాజం నిలుస్తుంది.. ఈ ధర్మ పరిరక్షణ యజ్ఞం నిరంతరం కొనసాగాలి..” అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భానుక నర్మదా మల్లికార్జున్, దీపిక, పిట్టల నాగేష్ ముదిరాజ్, శేఖర్ యాదవ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుడికుంట చెరువు పనుల పరిశీలన

**ముద్ర, శేరిలింగంపల్లి :** మసీదు బండలోని కుడికుంట చెరువును స్వచ్ఛంద సంస్థ సాహే ప్రతినిధి కల్పన రమేష్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ సౌజన్యంతో చేపడుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ పరిశీలించారు. ఈసందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. చెరువుల సుందరీకరణతో స్వచ్ఛమైన వర్షపు జలసిరులను ఒడిసిపడుదామని, చెరువులు జలకళతో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధిచేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని చైర్మన్ గాంధీ కొనియాడారు. చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ కాలనీ వాసులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, రాములు, మల్లేష్, పవన్, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**ముద్ర, కాప్రా :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నాచారం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త సోమ భావన గౌడ్, తన అనుచరులు పెద్దసంఖ్యలో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరారు. ఈసందర్భంగా నాచారం లోని వైజయంతి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. భావన గౌడ్, ఆమె అనుచరులను పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ముద్ర, మల్కాజిగిరి :** ఆర్థికంగా వెనకబడిన ప్రజలకు వైద్య చికిత్స కోసం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగపరచుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఎస్వీ నగర్లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు సీఎం ఫండ్ చెక్కులను మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, శాంతి శ్రీనివాసులు రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు తమ కార్యాలయం కృషి చేస్తుందని తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 25-02-2026
www.mudranews.in | @mudranews



## పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు

ఆరోగ్యం పట్ల జాగ్రత్త

పరీక్షల సమయంలో సరైన ఆహారం తీసుకోవాలి. సరిపడా నిద్ర తీసుకోవడం చాలా అవసరం.





# అన్నదాతను ముంచిన అకాల వర్షాలు

ముద్ర ప్రతినిధి, నిర్మల్:

సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు జిల్లాలోని పలు మండలాల్లో మొక్కజొన్న, పసుపు, మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మూడు రోజుల క్రితమే అకాల వర్షాల గురించి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా ఇంత భారీగా నష్టం జరుగుతుందని రైతాంగం ఊహించలేదు. ప్రధానంగా లక్ష్మణచాందా, పొనకల్, బైంసా, తానూర్, ఖానాపూర్ తదితర ప్రాంతాల్లో వర్షంతో పాటు వడగళ్ళు పడడంతో పంటలు నేలమట్టమయ్యాయి. మొక్కజొన్న పంట చేతికందే సమయంలో ఈ వర్షాలు వారి ఆశలను నీరు గార్చాయి. ఈ సంవత్సరం రైతుబంధు కూడా ఇంతవరకు రాలేదు. అలాగే యూరియా వంటి ఎరువుల కొరత కూడా రైతన్నను పట్టి పీడించింది ఇలాంటి తరుణంలో అప్పులు చేసి పంటలు సాగుచేసిన రైతులకు రెండు గంటల పాటు కురిసిన వర్షాలు, వడగళ్ళు అతలాకుతలం చేశాయి. దిగుబడి మాట అటుంచి కనీసం పెట్టుబడి కూడా చేతికందే పరిస్థితి లేక పోవడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది.

ప్రభుత్వం పంట నష్టంపై యుద్ధ ప్రాతిపదికన సర్వే జరిపించి బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఉద్యమ్ నమోదుపై అవగాహనా కార్యక్రమం




ముద్ర ప్రతినిధి, నిర్మల్:

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి మహిళా ప్రాంగణంలో ఉద్యమ్ నమోదు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్ పాల్గొన్నారు. ఉద్యమ్ నమోదు ద్వారా లభించే ప్రయోజనాలు, ప్రాధాన్యత గురించి అధికారులు వివరించారు.

బ్యాంకు రుణాలు సులభంగా పొందడం, విద్యుత్, పన్నులపై సబ్సిడీలు, ప్రభుత్వ సబ్సిడీలు, వివిధ పథకాల ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు పీఎంఈజీపీ, పీఎం ఎంవై, పీఎం విశ్వకర్మ, టీ–ప్రైడ్, డీఈ ఈటీ పథకాల గురించి వివరించి, వాటి ద్వారా వ్యాపారవేత్తలకు లభించే ప్రయోజనాలను తెలియజేశారు. బ్యాంకు రుణాల ప్రక్రియపై వివరిస్తూ వ్యాపారవేత్తలు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం ఎలా పొందాలో మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణం జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, సౌమ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను

# కలిసిన 'వెలిచాల', కార్పొరేటర్లు



ముద్ర, కరీంనగర్:

ఇటీవల నూతనంగా ఎన్నికైన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ అభ్యర్థులతో వెళ్లి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ పూల మొక్కలను అందించారు. అనంతరం పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సిపితో రాజేందర్ రావు చర్చించారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నారని ఇంకా మరింత ప్రగతి పథంలో పరుగులు పెట్టేలా మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి రాజేందర్రావు తీసుకొచ్చారు. కరీంనగర్ జిల్లాలో శాంతి భద్రతలు బేషుగ్గా ఉన్నాయని సిపి గౌష్ ఆలం కృషి ఎంతో ఉందని రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన అక్కన్నపేట సర్పంచ్




ముద్ర, కరీంనగర్:

మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో అక్కన్నపేట సర్పంచ్ జన్నారపు సంపత్, ఉప సర్పంచ్ లంబ శ్రీలేఖ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి మంత్రి ఆహ్వానించారు.

# ఇంటర్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సాగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ముద్ర, మహాదేవపూర్:

విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. 25వ తేది బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఏదేని సలహాలు, సందేహాలకు, పరీక్షా కేంద్రాల సమాచారం కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోలు రూం నంబర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 9705299368, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే 8008878060 నంబరుకు కాల్ చేయాలని ఆయన సూచించారు.

# బీఆర్ఎస్, బీజేపీ విలీనం ఖాయం

- పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం



ముద్ర, కరీంనగర్:

బీఆర్ఎస్, పార్టీ త్వరలోనే బీజేపీలో విలీనం కానుందనే విషయం వాస్తవమని పీసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గజ్జల కాంతం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్జల కాంతం మాట్లాడుతూ, బీఆర్ఎస్, పార్టీ త్వరలోనే బీజేపీలో విలీనం కానుందనే విషయం వాస్తవమని ఆరోపించారు. కేంద్ర హోం మంత్రి అమత్ షాతో బీఆర్ఎస్ నేతలు చర్చలు జరిపారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను జైలుకు పంపకుండా చూడాలనే చీకటి ఒప్పందం కుదిరిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం అభ్యర్థిని నిలబెట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తర్వాత ఎక్కువ స్థానాలు ఇండి పెండెంట్లు గెలుచుకున్నారని, బీఆర్ఎస్ జాడ కనిపించ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని, జవహర్ లాల్ నెహ్రూ దీర్ఘకాలం జైలు జీవితం గడిపారని, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచేశారు.

### బీజేపీపై విమర్శలు

బీజేపీలో ఉంటేనే హిందువులన్నట్టుగా ప్రచారం చేస్తున్నారని, బండి సంజయ్ కుమార్, జి.కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టారు. బీజేపీ పుట్టకముందే హిందుత్వం ఉందని అన్నారు. నరేంద్ర మోది హామీ ఇచ్చిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కరీంనగర్ మేయర్ స్థానాన్ని గెలుచుకున్న బీజేపీ రాష్ట్రానికి రూ.1000 కోట్లు తీసుకు వచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

### రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రశంసలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 16 గంటలు ప్రజల కోసం పనిచేస్తున్నారని, సంక్షేమ పథకాల అమలులో అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత లోపించిందని ఆరోపించారు. కేంద్ర ఇంజనీర్ల నివేదికలో లోపాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు ఐదేళ్ల మెయింటెనెన్స్ బాధ్యత ఉండాలని, ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అకుల ప్రకాశ్, గడ్డం నాగరాజు, కృదాశు ప్రభాకర్, గజ్జెల ఆనందరావు, ఎండి సలీం ఉద్దీన్, ఎర్ర శ్రీనివాస్, సుద్దాల లక్ష్మణ్, సముద్రాల అజయ్, మైసన్ మనోహర్, చొప్పదండి సత్యం, చామనపెల్లి చంద్రశేఖర్, గోస్కి శంకర్, కొండ్రా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ముద్ర, పెద్దపల్లి:

ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్లో సుల్తానాబాద్ తో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు రూ.99,11,484 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. గత పాలకులపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, తాజా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 70–80% వరకు విజయం లభించడం ఇందుకు నిదర్శనమన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్లో రూ.21 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలితపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీనియర్ మహిళా కాంగ్రెస్ నేతలకు

# రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి




ముద్ర, కరీంనగర్:

కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా బూతు స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడంతో పాటు 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ సీనియర్ మహిళా నేతలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. రాబోయే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గాజుల సుకన్య, జ్యోతి రెడ్డి, వెన్నం రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ దే సర్కారు

- కేటీఆర్

ముద్ర ప్రతినిధి, నిర్మల్:

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం సడలిందని, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం బీఆర్ఎస్ దేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను పరామర్శించేందుకు మంగళవారం వెళుతున్న క్రమంలో ఆయనకు పార్టీ శ్రేణులు గంజాల్ టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా వారికి ఆయన అభివాదం చేసి మాట్లాడారు. అక్రమ కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటి అయిందని విమర్శించారు. ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. హామీలు అమలు పరచటంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల్లో పాల్గొన్న మంత్రి 'అడ్లూరి'



ముద్ర, ధర్మపురి:

ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు నిర్వహించగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఎల్లమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# హెల్త్ స్కీమ్‌పై ఎంప్లాయీస్ జేఏసీ హర్షం



ముద్ర, కరీంనగర్:

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్‌పై కరీంనగర్ జిల్లా ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రూ.1056 కోట్ల నిధు లతో హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం, ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో రూ.1.2 కోట్ల ఉచిత బీమా కల్పించడం, 60 సంవత్సరాల లోపు సాధారణ మరణం చెందిన ఉద్యోగులకు రూ.10 లక్షల బీమా వర్తింపజేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ నిధులను ఇతర సంక్షేమ పథకాల కోసం వినియోగించకుండా, కేవలం ఉద్యోగుల ఆరోగ్య రక్షణ కోసమే వినియోగించాలని కోరారు. పూర్తిస్థాయి క్యాష్‌లెస్, లిమిట్ లెస్ వైద్య విధానాన్ని అమలు చేసేలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, ఉద్యోగులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా తరపున రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవోల సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ, జేఏసీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళిచరణ్, కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, పట్టణ సంఘం అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి సుమంత్ రావు, రూరల్ అధ్యక్షుడు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి, కార్యదర్శి లింగయ్య, మహిళా నాయకులు శారద, సునీత, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, శంషుద్దీన్, వంశీ, కరుణాకర్, కమలాకర్, శంకర్ నారాయణ, లవకుమార్, రాజేష్, నరేష్, జియా, సంపత్, ప్రదీప్, కొమురయ్య, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
25.02.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews

7

తూర్పు తెలంగాణ
వరంగల్, ఖమ్మం, నల్గొండ
Warangal,Khammam,Nalgonda

**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**

పరీక్ష కేంద్రానికి ముందుగానే వెళ్లడంపరీక్ష రోజు ఆలస్యంగా వెళ్లకూడదు. కనీసం 30 నిమిషాల ముందే సెంటర్‌కు చేరుకోవాలి.






## టూరిజం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

- **అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కరరావు**

**ముద్ర ప్రతినిధి, భువనగిరి:**

టూరిజం మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. టూరిజం మాస్టర్ ప్లాన్ తయారీలో భాగంగా మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానంగా రాచకొండ, భువనగిరి ఫోర్ట్, మహదేవ్ పూర్, యాదాద్రి టెంపుల్, కొలనుపాక, మత్స్యగిరి గుట్ట, ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రణాళిక లు ఓయంట్స్ సొల్యూషన్ వారు రూపొందిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అధికారి కే.ధనంజనేయులు, అసిస్టెంట్ డైరెక్టర్ ఓంప్రకాష్, ఓయంట్స్ నుండి శ్రీయానిష్ కుమార్, రఘువేంద్ర, వివేరా వెంకట్ రెడ్డి, అంజయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి, దేవస్థాన అధికారి, డిప్యూటీ కలెక్టర్ టూరిజం రామ మూర్తి, పోచంపల్లి యాదగిరిగుట్ట భువనగిరి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.





## పకడ్బందీగా ఇంటర్, టెన్త్ పరీక్షలు

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

ఇంటర్, టెన్త్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ టెన్త్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్య శాఖ అధికారులు, ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు, కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా ఫర్నీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరీక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరీక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంక్ష యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం జిల్లా లో ఇంటర్మీడియట్ లో మొత్తం 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు గాను 12,813 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతారని అన్నారు . పదవ తరగతి పరీక్షకు 50 పరీక్ష కేంద్రాలు, 8933 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో తగిన ఫర్నీచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులందరినీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ కి సన్మానం

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

భువనగిరి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీదేవి ఉత్సవ కమిటీ, భువనగిరి కిరణం, జనరల్ మార్చేంట్ డిస్టిబ్యూటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, వార్డ్ కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ, మార్చేంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- **భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**ముద్ర, కొత్తగూడెం:**




ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన అధికారుల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు .ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడేట్ అధికారి వెంకటేశ్వర్లు ,వైద్య శాఖ అధికారి తుకారాం రాతోడ్,డి పి ఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత,రవాణా శాఖ అధికారి,టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి ,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వదిన గొంతు కోసిన మరిది భూ తగాదాలు కారణం?

**ముద్ర, మోత్కూరు:**

వదిన గొంతు కోసి మరిది పరారైన సంఘటన మంగళవారం పాలడుగు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలడుగు గ్రామానికి చెందిన బొంత లక్ష్మి భర్త నర్సింహ సుమారు ఐదు నెలల క్రితం అనారోగ్యంతో మరణించగా, ఆమె వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుందని తెలిపారు. 3 ఎకరాలు అక్రమంగా పట్టా చేసుకుందని ఆమె మరిది అశోక్ కు ఆమెకు కొద్దిరోజులుగా తగాదా నడుస్తున్నట్లు తెలిపారు. లక్ష్మీ భర్త నర్సింహ ఉన్నప్పుడు కూడా భూ తగాధ విషయాలలో అన్నదమ్ముల కుటుంబాలు దాడులు చేసుకున్నట్లు, కేసు కూడా నడుస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే లక్ష్మి వ్యవసాయ బావి దగ్గరికి వెళ్తున్న క్రమంలో దారి కాసి అశోక్ చెల్లె కొడుకులతో కలిసి గొంతు కోసి పరారైనట్లు తెలిపారు. ఆమెకు రక్తస్రావం అవుతుండడంతో ప్రాథమిక చికిత్స నిర్వహించి 108 అంబులెన్స్ లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు . ఈ ఘటనపై బాధితురాలు సోదరి చంద్రమ్మ ఇచ్చిన మేరకు మోత్కూరు సిఐ సి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రమశిక్షణతో లక్ష్యాలు సాధించవచ్చు

- **ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**ముద్ర, కొత్తగూడెం:**




క్రమశిక్షణతో లక్ష్యాలు సాధించవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ అనే అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రమాదేవి,విజయ,రాకేష్,విజయసింహారెడ్డి,ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చూడాలి

- **జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**ముద్ర ప్రతినిధి, భువనగిరి:**



జిల్లాలోని పరిశ్రమలలో, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు అవాంఛనీయ సంఘటన లు జరగకుండా కంపెనీల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్పీ అక్షాంక్ష యాదవ్, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ తో కలసి పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కర్మాగారాలు మరియు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై సమీక్షించారు. జిల్లాలోని రసాయన, బల్క్ డ్రగ్స్ మరియు ప్రమాదకర (హాజరుదొస్) కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికుల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా, పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ.., జిల్లాలో ఏదైనా ప్రమాదం సంభవించిన సందర్భంలో స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని, విషపూరిత వాయువులు లేదా పొగ వల్ల చుట్టుపక్కల నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ప్రజలను సురక్షిత చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ దేవి, డిఐసి రవీందర్, జిల్లా ఫైర్ అధికారి సందేశ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, నల్గొండ, డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తడి లేకుండా పరీక్షలు రాయాలి

**ముద్ర ప్రతినిధి, భువనగిరి :**

ఒత్తడికిగురికాకుండా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులకు సూచించారు. గురువారం నుంచి ఇంటర్మీడియేట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షల్లో విద్యార్థిని , విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని మీ శ్రమకు తగ్గ ఫలితాన్ని అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆకాక్షించారు. ఎటువంటి ఒత్తిడికి లోనవ్వకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి విజయాన్ని సాధిస్తారని ఆశిస్తున్నాను. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసి నూరు శాతం ఫలితాలు సాధించి జిల్లాకు , తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.

## ఇళ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యం

- **భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్యను ఖండించిన ఎంపీ రవిచంద్ర**

**ముద్ర, ఖమ్మం:**




ఖమ్మం నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చివేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**

హాల్ టికెట్ మరియు అవసరమైన వస్తువులు హాల్ టికెట్, పెన్ను, పెన్సిల్స్ వంటి అవసరమైనవి ముందే సిద్ధం చేసుకోవాలి. ఏది మరిచిపోకుండా చూసుకోవాలి.



# టిజి ఐపాస్ విధానం మరింత వేగవంతం



- **సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:**

జిల్లాలో పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా టిజి ఐపాస్ విధానం ప్రకారం పారదర్శకతతో, వేగవంతంగా మంజూరు చేయాలని కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ, టీఎస్ ఐపాస్, సీఎస్ఆర్ నిధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులను ఒకే వేదికపై అందించే విధానాన్ని అధికారులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా అధికారులు చూసుకోవాలని అన్నారు.

**సీఎస్ఆర్ నిధుల వినియోగంపై..**

విద్య, ఆరోగ్యం, హాస్టల్ సంక్షేమం వంటి అత్యవసర రంగాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు ప్రతిపాదించిన అత్యవసర అభివృద్ధి కార్యక్రమాలకు సిఎస్ఆర్ నిధులను సమర్ధవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు. సంక్షేమ శాఖల హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు న్యూట్రిషన్ కిట్ల సరఫరా, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ గ్రౌండ్ అభివృద్ధి, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసుల ఏర్పాటు, మోడల్ స్కూల్స్ లో సైన్స్ ల్యాబ్‌ల అభివృద్ధి, ఆర్వో వాటర్ ప్లాంట్లు, టాయిలెట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక వేత్తల సహకారంతో సిఎస్ఆర్ నిధులను పారదర్శకంగా వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ పాండు, సీపీవో బాలశౌరి, జీఎం డీఐసీ తుల్జారాం నాయక్, ఎల్‌డిఎం నర్సింగరావు, ఇడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



- **ఎమ్మెల్యే డా. రోహిత్ రావ్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. మంగళవారం మెదక్ క్యాంపు కార్యాలయంలో హవేలి ఘనపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. ఒకవైపు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూనే అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డు ఇవ్వలేని దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియగా చేశామన్నారు. డ్వాక్రా మహిళలకు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ద్వారా డబ్బులు ఆదా చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద దాదాపు రూ. 5 కోట్లు అందజేశామన్నారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు అందజేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఏడీ విజయనిర్మల, హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేశ్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుగుల గంగాధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరుశరామ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అంజనేయులు గౌడ్, శంకర్ గౌడ్, దాయర రవి, హాఫిజ్, నాగిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే




**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శాస్త్రి రోడ్ లో మదీనా బ్యాంగిల్స్ స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనదని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, లతీఫ్, కామెల్, కళింపటేల్, వాజిద్, మోటు నాయక్ పైల్వాన్, రోషన్ పటేల్, కుద్దూస్ కలీం బాబా, నాగుల విజయ్ కుమార్, డాకురి అశోక్ గౌడ్, తులసి పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:**





జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ గురించి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్స్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో బుధవారం నుంచి ఏప్రిల్ 16 వరకు 82 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 15,358 విద్యార్థులు హాజరవుతుండగా, వారిలో బాలురు 7,700, బాలికలు 7,637 తో పాటు ప్రైవేట్ విద్యార్థులు 21 పరీక్ష రాయనున్నారు. నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు 82 మంది, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు 82 మంది, కస్టోడియన్స్ ఆఫీసర్లు 9మందిని నియమించినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో వాష్ రూమ్స్ క్లీనింగ్, తాగునీటి సౌకర్యం, మెడికల్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు విధులు నిర్వహించే సెంటర్లో అన్ని వసతులు ఉన్నాయని చెక్ చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు తప్పనిసరి, అన్ని గదుల్లో వెలుతురు వచ్చేలా ట్యూబ్ లైట్లు ఆమర్చుకోవాలని, ఫర్నీచర్ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నుంచి సెంటర్ వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించి పరీక్ష సమయానికి గంట ముందే సెంటర్ కు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో మాల్ ప్రాక్టీస్ జరగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆయా సెంటర్లలో పరీక్ష నిర్వహించే పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్ తీసుకోవాలని, ఇన్విజిలేటర్ కు శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుంచి సెంటర్ లకు, పరీక్ష పూర్తయ్యాక పేపర్ లను పోలీస్ అధికారుల సమక్షం లో ఎస్కార్ట్ సహాయంతో తీసుకెళ్లాలని తెలిపారు. పరీక్ష సమయానికి కంటే 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు మినహాయింపు కల్పించినట్లు తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

**పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

ఈనెల 25 నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం విద్యార్థులు 12,334 పరీక్షలు రాయనున్నారు. ఫస్ట్ ఇయర్ జనరల్ 5,710 మంది, ఫస్ట్ ఇయర్ ఒకేషనల్ 599 మంది, మొత్తం 6,309 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అలాగే సెకండ్ ఇయర్ జనరల్ 5,472 మంది, సెకండ్ ఇయర్ ఒకేషనల్ 533 మంది, మొత్తం 6,025 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 28 పరీక్ష కేంద్రాలు, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్, 4 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు



ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు**

**మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు**



ఇంటర్ పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణాకు ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు

# డీఏ బకాయిలు క్లియర్ చేయాల్సిందే

- **టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్**

**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:**



ఉద్యోగుల డిఏ బకాయిలు ప్రభుత్వం త్వరగా చెల్లించాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్ చేశారు. టీఎన్జీవో అల్లాదుర్గం యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐబి కార్యాలయంలో జిల్లా నాయకుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కంటి తుడుపు చర్యలు చేపట్టి బకాయిలను మరింత పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాను భౌగోళిక అంశాలను పరిగణలోకి తీసుకోకుండా రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడంతో నిరుద్యోగులకే కాకుండా ఉద్యోగులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మెదక్ జిల్లా మొత్తాన్ని చార్మినార్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. అందుకు మండల స్థాయిలో టీఎన్జీవో యూనియన్లు సైతం నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగికి వ్యక్తిగత లాభాలతో పనిలేదని, ఉద్యోగి హక్కులకు భంగం కలగకుండా ఉంటే ప్రజలకు మరింత సేవ చేయగలుగుతాడని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిన కారణంగానే ఉద్యోగులు తగిన బుద్ధి చెప్పారని, ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగ వ్యవస్థల హక్కులకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే టీఎన్జీవోస్ తగిన విధంగా ప్రవర్తిస్తుందని, అందుకు ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఒక కోటి 20 లక్షల ప్రమాద బీమాను అందించే విధంగా చర్యలు తీసుకోవడం, ఉద్యోగులు ప్రభుత్వం సంయుక్తంగా నిధుల సమీకరణతో ఉద్యోగికి కార్పొరేట్ వైద్యం అందించేందుకుగాను హెల్త్ కార్డ్స్ మంజూరు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు కచ్చితంగా విడుదల చేసే విధంగా విధి విధానాలు ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఫోరం ప్రెసిడెంట్ గోపాల్, పంచాయతీ సెక్రటరీ ఫోరం అధ్యక్షుడు సంతోష్, అల్లాదుర్గం యూనిట్ అధ్యక్షుడు ధర్మచందర్, ట్రెజరర్ వినీత్, వైస్ ప్రెసిడెంట్లు లింగప్ప, చంద్రకాంత్, జాయింట్ సెక్రెటరీ సునీల్, టీఎన్జీవో ఉద్యోగులు మహేందర్ రెడ్డి, అంజయ్య, చక్రధర్ తో పాటు అల్లాదుర్గం, శంకరంపేట్, రేగోడు మండలాలకు చెందిన టీఎన్జీవో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# కెసిఆర్ సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

- **చింతమడక బీరప్ప ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట, ముద్ర ప్రతినిధి:**

కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. చింతమడక గ్రామంలో నిర్వహించిన బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామిని దర్శించుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కథలో పాల్గొని మాట్లాడారు. బీరప్ప స్వామి దయతో మీ అందరి ఆశీస్సులతో కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ అందరిని అడిగినట్లు చెప్పారని, బీరప్ప ఉత్సవాలకు సహాయం కూడా అందించారని తెలిపారు. ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించారని గ్రామ ప్రజలు అందరు ఐక్యతతో ఉండాలని ఆకాంక్షించారు, తన వంతు సహాయంగా రూ.లక్ష ఇచ్చినట్లు తెలిపారు. స్వామి దయతో అన్నింటా శుభం జరగాలని ఆకాంక్షించారు.

# పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

- **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, ముద్ర ప్రతినిధి:**

జిల్లాలో రేపటి నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్, మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 54 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 22 మంది అదనపు సూపరింటెండెంట్లు, 54 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 17,762 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 18,224 మంది విద్యార్థులు హాజరుకానుండగా, జిల్లాలో మొత్తం 35,986 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు జిల్లాలో 24,657 మంది విద్యార్థులు హాజరుకానున్నారనీ ఈ పరీక్షల కోసం 123




పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు కల్పించినట్లు వెల్లడించారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, డీఈవో వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవింద్ రామ్, డిటిఓ కవిత, జడ్పీ సీఈవో, డిపిఓ జానకి రెడ్డి, డిఎంఎల్‌హెచ్ఓ వసంత్ రావు, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రూ.40 లక్షల విలువ చేసే విదేశీ మద్యం స్వాధీనం



- **నలుగురు అరెస్ట్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

రూ. 40 లక్షల విలువ చేసే విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మెదక్ డివిజన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం ఎన్ఫోర్స్మెంట్ మెదక్, నర్సాపూర్ ఎక్సైజ్ బృందాలు విశ్వసనీయ సమాచారం మేరకు మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామం వద్ద మెస్సర్స్ మారిడి బయో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పక్కన ఉన్న స్థలంలో దాడి చేసి, 587.25 లీటర్ల 783 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ. 40 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు ఒడిశా రాష్ట్రం బాలేశ్వర్ కు చెందిన అభయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన షేక్ నాగుల్ మీరా, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన గుండుపల్లి కుమార సాయి, అనంతపురం జిల్లా కొనగాని రాజేశ్ గా గుర్తించారు. ఈ దాడిలో నాలుగు బృందాలు పాల్గొన్నట్లు వివరించారు. తనతో పాటు కె. శ్రీనివాస్ రావు, గులాం ముస్తఫా, సిహెచ్. చంద్ర శేఖర్, వి. రాఘవేందర్ రావు, ఎండీ. ఖాజా అజీజ్ అహ్మద్, అరుణ, యాదయ్య, ఎండీ. అబిద్ హుస్సెన్, విట్టల్, కే. సాయి కిరణ్, వి. ప్రభాకర్, రాజ్ శేఖర్, సతీష్ మోహన్, రామారావు నాయక్ ఉన్నట్లు తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
25.02.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**



ప్రశ్నపత్రం పూర్తిగా చదవడం ప్రశ్నపత్రం వచ్చిన వెంటనే తొందరపడకుండా పూర్తిగా చదవాలి. ఏ ప్రశ్నకు ఎంత మార్కులు ఉన్నాయో అర్థం చేసుకోవాలి.



## మూసీ ప్రక్షాళనలో ముందడుగు

- **కిస్మత్‌పురా, దర్గా, బండ్లగూడ జాగీర్, ఉప్పరపల్లి పరిధిలోని నిర్మాణాలు స్వాధీనం**
- **రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి**

**ముద్ర, హైదరాబాద్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవన ప్రాజెక్టులో భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. మూసీ ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టబోయే పనులు.. తీసుకున్నచర్యలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే నోటిషికేషన్లు జారీ చేసింది. ఈ క్రమంలో ఆయా నిర్మాణలకు అవసరమైన భూములను నిర్వాసితుల నుంచి సేకరించే పనిలో స్పీడ్ పెంచింది. మూసీ నది సరిహద్దుల నుంచి 50 మీటర్ల లోపల ఉన్న అన్ని నివాసాలు, ఇతర నిర్మాణాలను స్వాధీనం చేసుకునేందుకు సర్కార్ వడివడిగా అడుగులేస్తున్నది. ఈ ప్రక్రియను పారదర్శకగా నిర్వహించేందుకు దశలవారీగా ప్రణాళికలు సిద్ధం చేసింది. భూసేకరణ ప్రక్రియలో భాగంగా బాధితుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన సర్కార్.. ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిన 60 రోజుల్లోపు ప్రభావిత ప్రాంతాల ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తి చేస్తామని ఇది వరకే ప్రకటించింది. ఆ తర్వాతే తుది నిర్ణయం తీసుకుని నిర్మాణాలను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేసింది. నగర అభివృద్ధిని పరిగణలోకి తీసుకుని మూసీ తీర ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరింది. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ పరిధిలోని మూసీ ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టబోయే చర్యలపై స్థానిక ఆర్డీవో వెంకట్ రెడ్డి మంగళవారం కీలక ప్రకటన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేశామని, నిబంధనల ప్రకారం నిర్మాణాలను స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని కిస్మత్‌పురా, దర్గా ప్రాంతాలకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు ఇప్పటికే జారీ చేసినట్లు ఆర్డీవో వెల్లడించారు. వీటితో పాటు బండ్లగూడ జాగీర్, ఉప్పరపల్లి పరిధిలో ఉన్న నిర్మాణాలను కూడా త్వరలోనే స్వాధీనం చేసుకోనున్నట్లు ఆయన తెలిపారు. గత కొంతకాలంగా చర్చనీయాంశమైన మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ అంశంపై స్పష్టత ఇచ్చిన ఆర్డీవో... ఆ అపార్ట్‌మెంట్ పూర్తిగా మూసీ బఫర్ జోన్‌లోనే ఉందని ఆయన ధృవీకరించారు. గతంలో అన్ని అనుమతులు పొంది దీనిని నిర్మించినప్పటికీ, ప్రస్తుతం ప్రాజెక్టు నిబంధనల దృష్ట్యా దీనిని స్వాధీనం చేసుకోక తప్పదని పేర్కొన్నారు. అయితే నిబంధనల ప్రకారం బాధితులకు తగిన పరిహారం చెల్లించిన తర్వాతే అపార్ట్‌మెంట్‌ను స్వాధీనం చేసుకుంటామని వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.



## లొంగిపోతే ముప్పు ఉండదు

- **మావోయిస్టులకు ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ హామీ**
- **ఆలస్యం కాకుండా చూసుకోండి**
- **ప్రభుత్వానికి లేఖరాసిన బలంగిర్-బర్‌గఢ్-మహాసముంద్ డివిజన్ (బీబీఎం) దళం**

**నేషనల్ డెస్క్ :**

అజ్ఞాతం వీడి.. జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ హామీ ఇచ్చారు. లొంగిపోయే మావోయిస్టుల భద్రత విషయంలో ఎలాంటి ముప్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు. సేఫ్ సరెండర్ కోరుతూ బలంగిర్‌బర్‌గఢ్‌మహాసముంద్ డివిజన్ (బీబీఎం)కు చెందిన మావోయిస్టులు రాసిన లేఖపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా అక్కడి మీడియాతో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా బోర్డర్‌లో యాక్టివ్‌గా ఉండే బీబీఎం డివిజన్‌కు చెందిన 15 మంది మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నారంటూ మావోయిస్టు పార్టీ పశ్చిమ సబ్ జోనల్ సెక్రెటరీ వికాస్ పేరిట ఛత్తీస్ గఢ్ ప్రభుత్వానికి లేఖ అందిందని చెప్పారు. అయితే లొంగిపోయిన తమ భద్రతకు ఎలాంటి ముప్పు ఉండదంటూ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ రేడియోలో సందేశం ఇవ్వాలని ఈ లేఖలో కోరారని వివరించారు. రేడియో సందేశం బ్రాడ్‌కాస్ట్ అయిన తర్వాత వచ్చే నెల 2, లేదా 3న సభ్యులు రహస్య స్థావరాల నుంచి బయట కొచ్చి లొంగిపోతారని ఈ లేఖలో పేర్కొన్నారు. దీంతో ఈ లేఖపై స్పందించిన విజయ్ శర్మ మీరు రాసిన లేఖ మాకు అందిందని ధృవీకరించారు. అయితే లొంగిపోవడం మీ మీదే ఆధారపడి ఉంటుందన్న ఆయన.. అందుకే ప్రత్యేకంగా వికాస్ ను కోరుతున్నానని చెప్పారు. లేఖలో పేర్కొన్నట్లు డీబీసీ ముగ్గురు సభ్యులు, ఏరియా కమిటీకి చెందిన ఐదుగురు సభ్యులు, పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు మొత్తం పద్నాలుగు మంది బస్తర్‌కు చెందినవారు, ఒకరు తెలంగాణకు చెందిన వారు అందరూ లొంగిపోవాలని విజయ్ శర్మ సూచించారు. మావోయిస్టుల్లో బస్తర్ వారైనా, తెలంగాణ వారైనా ఇద్దరూ తమ దృష్టిలో సమానమే అని చెప్పారు. తప్పకుండా అజ్ఞాతం వీడి బయటకు వచ్చేయాలన్న ఆయన మావోయిస్టులు చేతిలో ఉన్న ఆయుధాలు ఏవైనా ఉంటే వాటిని కూడా తీసుకురావాలని సూచించారు. ఇంకా ఎక్కడైనా డంప్ చేసిన ఆయుధాలు ఉంటే వాటి గురించి సమాచారం ఇస్తే వాటిని కూడా క్లియర్ చేసుకుంటామని వెల్లడించారు. మార్చి 2, 3 తేదీలకు మించి ఆలస్యం కాకుండా చూసుకోవాలని సూచించారు.

## స్వర్ణ దేవాలయంలా.. భాగ్యలక్ష్మి ఆలయం





- **అధికారంలోకి రాగానే అదే చేస్తాం**
- **ఢిల్లీకి మూటలు మోసేందుకే పని కొస్తాడు**
- **సీఎం రేవంత్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపణలు**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని స్వర్ణ దేవాలయంగా మారుస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కరీంనగర్ మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు సహా పలువురు కౌన్సిలర్లతో కలిసి హైదరాబాద్ పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారిని బండి సంజయ్ దర్శించుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ ఆలయాలపై దాడులు పెరిగాయని, ఎంఐఎం పార్టీతో కలిసి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కాషాయ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే భాగ్యలక్ష్మి ఆలయాన్ని స్వర్ణ దేవాలయంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

**అమృత్‌సర్ గోల్డెన్ టెంపుల్ లా..**

చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి పూర్వవైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా బండి సంజయ్ హామీ ఇచ్చారు. హిందూ సమాజానికి రక్షణ కవచంగా ప్రస్తుతం ఈ భాగ్యలక్ష్మి ఆలయం ఉందని పేర్కొన్నారు. మరోవైపు.. తాను గతంలో నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్ర భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచే మొదలై సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్లు గుర్తు చేసుకున్నారు. 2021 ఆగస్టు 28న ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభం కాగా.. ఆ యాత్రకు నేటితో సరిగ్గా 1640 రోజులు పూర్తి కావడం ఒక అద్భుతమని.. అలాంటి రోజున మళ్లీ అమ్మవారిని దర్శించుకున్నట్లు వివరించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయం సహా సంతోష్ నగర్, శంషాబాద్‌లలో ఉన్న ఆలయాల్లో విగ్రహాలు ధ్వంసం చేశారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎం పార్టీతో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కై హిందువుల మనోభావాలను దెబ్బతీస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు.

**హామీలు ఏమైనాయి...**

ఆరు గ్యారంటీల అమలుపై నిలదీశారు. 18 మంత్రివర్గ సమావేశాల్లో రైతు భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం వంటి హామీలపై ఒక్కసారి కూడా చర్చ జరగలేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల సమస్యలను గాలికొదిలేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఢిల్లీకి మూటలు మోసే బిజీలో ఉన్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఉద్యోగుల పీఆర్సీ, డీఏ బకాయిల మాటే సీఎం రేవంత్ రెడ్డి ఎత్తడం లేదని ఆరోపించారు. ఉద్యోగుల సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ బిజినెస్ చేస్తోందని మండిపడ్డారు. బాన్సువాడలో బీజేపీ నేతలపై జరుగుతున్న అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.


**ఢిల్లీకి మూటలు మోసేందుకే..**

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోయడానికి తప్ప దేనికి పనికిరారని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ఆలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. మా దేవాలయాలను కాపాడండి అంటూ మెజారిటీ హిందూ సమాజం బిచ్చం ఎత్తుకునే పరిస్థితి వచ్చిందని చెప్పారు. సోషల్ మీడియాలో వచ్చే పనికిమాలిన విమర్శలను పట్టించుకోవద్దని బీజేపీ శ్రేణులకు సూచించారు. ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేశారని రేవంత్ రెడ్డిపై ఆరోపణలు గుప్పించారు.


## ఇండ్లు కూల్చి.. గాంధీ విగ్రహం పెట్టొద్దు

- **సీఎం రేవంత్ కు గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ విజ్ఞప్తి**

**ముద్ర, హైదరాబాద్ :**







హైదరాబాద్‌లో మూసీ నది ఒడ్డున తెలంగాణ సర్కార్ నిర్మించదలచిన గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయవద్దని గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు.. అక్కడ ఉన్న ఇళ్లను కూలగొట్టడాన్ని ఆయన ఖండించారు. వెంటనే ఇళ్లను కూల్చడాన్ని ఆపేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్ వేదికగా సీఎంను అభ్యర్థించారు. ఒక వేళ గాంధీ బతికి ఉంటే.. ఇలా చేయొద్దని చెప్పేవారని తుషార్ వెల్లడించారు. గాంధీ విగ్రహ ఏర్పాటు కోసం.. అక్కడ ఉన్న ఇళ్లను కూల్చేసి.. స్థానికులను వారి ఇళ్ల నుంచి వెళ్లగొట్టడం సరైందని కాదన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలకు ఇది విరుద్ధమని పేర్కొన్నారు. ఒకవేళ గాంధీజీ బతికి ఉంటే తన పేరు మీద, తన విగ్రహ నిర్మాణం కోసం ఇలాంటివి చేయొద్దని చెప్పేవారని వెల్లడించారు. అందుకే ఈ గాంధీ విగ్రహ ఏర్పాటును వెంటనే ఆపాలని తుషార్ గాంధీ తెలిపారు. విగ్రహాల ఏర్పాటు కంటే పేద ప్రజల కనీస అవసరాలే తనకు ముఖ్యమని గాంధీజీ నమ్మేవారని ఈ సందర్భంగా తుషార్ పేర్కొన్నారు. అలాంటిది ఆయన విగ్రహాన్ని పెట్టడం కోసం పేదల ఇళ్లను తొలగించడం గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధమని తెలిపారు. ఇదీలావుంటే.. మూసీ సుందరీకరణ పేరుతో.. నది ఒడ్డున గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. హిమాయత్ సాగర్ నుంచి ప్రారంభమైన మూసీ నదికి దాదాపు 900 మీటర్ల దూరంలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఏకంగా 24 వేల ఎకరాలను సేకరించాలని ప్రణాళికలు వేసింది. రూ.1.5 లక్షల కోట్లతో చేపట్టనున్న మూసీ సుందరీకరణ కోసం 1.5 లక్షలకు పైగా కుటుంబాలను అక్కడి నుంచి తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందనే విమర్శలు ఉన్నాయి. అయితే మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా కేవలం 3200 ఎకరాలు మాత్రమే సేకరిస్తామని.. 10 వేల నిర్మాణాలే ప్రభావితం అవుతాయని గతేడాది డిసెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో సర్కార్ పేర్కొంది.


## హెచ్‌ఎండీఏ పరిధి పెంపు

- **మరో నాలుగు గ్రామాలు కలిపిన సర్కార్**
- **నవాబ్ పేట్ మండలంలోని పల్లెలు విలీనం**
- **11 జిల్లాలకు విస్తరించిన హెచ్‌ఎండీఏ పరిధి**
- **10,472 చ.కి.మీకి పెరిగిన మెట్రో ప్రాంతం**
- **నగరాభివృద్ధికి కీలక ప్రాజెక్టులకు ఆమోదం**
- **1359కి చేరిన గ్రామాల సంఖ్య**

**ముద్ర, హైదరాబాద్ :**

hmda Growing Global

హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు తోడుగా.. భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని నిర్మిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మహానగర విస్తరణపై దృష్టి సారించింది. ఇప్పటికే నగరానికి దక్షిణాన మీర్‌ఖాన్ పేట ప్రాంతంలో దాదాపు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ పేరిట కొత్త నగరం రూపుదిద్దుకుంటోంది. మరోవైపు హెచ్‌ఎండీఏ పరిధినీ సర్కార్ విస్తరిస్తోంది. గతంలోనే పలు గ్రామాలను హెచ్‌ఎండీఏ పరిధిలో చేర్చగా.. తాజాగా మరో నాలుగు గ్రామాలను కూడా చేర్చారు. ఈనెల 23న సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ మండలంలోని చిట్టిగూడ, యావపూర్, మోమిన్ పేట మండలం టేకులపల్లి, ఎంకతాల గ్రామాలను హెచ్‌ఎండీఏ పరిధిలోకి చేర్చారు. దీంతో హెచ్‌ఎండీఏ పరిధిలోని గ్రామాల సంఖ్య 1359కి చేరింది. ప్రస్తుతం హెచ్‌ఎండీఏ పరిధిలో 11 జిల్లాలు, 104 మండలాలు, 1359 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. గతంలో హెచ్‌ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు కాగా.. 7 జిల్లాలు, 74 మండలాలు, సుమారు 1000 గ్రామపంచాయతీలు ఉండేవి. గతేడాది హెచ్‌ఎండీఏ పరిధిని విస్తరించారు. మరో 3 వేల చదరపు కిలోమీటర్లు విస్తరస్తూ.. 10,472.72 చదరపు కిలోమీటర్లగా నిర్ణయించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, నల్గొండ, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలను హెచ్‌ఎండీఏ పరిధిలో చేర్చారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 533 గ్రామాలు ఉన్నాయి. అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 3 గ్రామాలు ఉన్నాయి. ఇక కేబినెట్ భేటీలో హైదరాబాద్ మహానగరానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. నగరంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు అవసరమైన 42 ఎకరాలను రక్షణ శాఖ నుంచి తీసుకున్నందున సమాన విలువైన భూములు కింద రక్షణ శాఖకు కాప్రా మండలంలో 153 ఎకరాలు బదలాయింపు చేశారు. కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ రెండోదశకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.



## అమ్మాయిలూ.. జాగ్రత్త!!

- **యువతులకు హెచ్చరిక**

**ముద్ర, హైదరాబాద్ :**

పెళ్లి పేరుతో యువతులను మోసం చేస్తున్న ఘటనలు హైదరాబాద్‌లో పెరుగుతున్నాయి. నిశ్చితార్థం తర్వాత సన్నిహితంగా మారి, శారీరకంగా దగ్గరవుతున్న కొందరు నయవంచకులు, అనంతరం అదనపు కట్నం డిమాండ్ చేస్తూ పెళ్లి రద్దు చేస్తామని బెదిరిస్తున్నారు. పరువు భయంతో బాధితులు ఫిర్యాదు చేయకపోవడాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారు.

అబ్బాయి ప్రవర్తనపై ముందుగానే ఆరా తీసుకోవాలని, ఒత్తిడి లేదా డబ్బు డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని షీ టీమ్స్ సూచించాయి. సమస్యలు ఎదురైతే 9490616555 లేదా 100కు సంప్రదించాలని తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక

# ముద్ర

25.02.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**


సమాధానాల ప్రదర్శన
సమాధానాలను స్పష్టంగా, శుభ్రంగా రాయాలి.
ముఖ్యమైన పాయింట్లను అండర్లైన్ చేయడం మంచిది.



# హెరిటేజ్ పై వాస్తవాలు చెప్పేసిన చంద్రబాబు

**ముద్ర న్యూస్ :**

గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో టీటీడీ లడ్డు కు సంబంధించి నెయ్యి కల్తీ అంశం రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. దీనిపై అధికార విపక్షం మధ్య గట్టి యుద్ధమే నడుస్తోంది. గత కొన్ని నెలలుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపట్టింది. కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసింది. నెయ్యిలో కల్తీ జరిగిందని నిర్ధారించింది. అయితే సీఎం చంద్రబాబు చెప్పినట్టు జంతు కొవ్వు లేదు కదా అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తోంది. అదే సమయంలో హెరిటేజ్ కోసమే ఇలా చేస్తున్నారు అంటూ కొత్త ఆరోపణలు చేయడం ప్రారంభించింది. ఇందాపూర్ డైరీ తో కలిపి హెరిటేజ్ పై ఆరోపణలు మొదలుపెట్టింది. అయితే దీనికోసం శాసనమండలిలో చర్చ కోసం పట్టు పట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా శాసనసభలో చర్చకు అవకాశం కల్పించింది. సభకు రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేసింది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సభకు హాజరయ్యేందుకు ఎవరు ముందుకు రాలేదు.



**సుదీర్ఘ వివరణ..**

ప్రస్తుతం శాసనసభలో చర్చ సాగుతోంది హెరిటేజ్ పై. దీనిపై చంద్రబాబు సుదీర్ఘంగా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎన్డిడిబి రిపోర్టు ఆధారంగానే తాను నెయ్యిలో కల్తీ జరిగిందని ఆరోపణలు చేశానని.. అసలు 2022 నుంచి ఏం జరిగింది అనే దానిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు చంద్రబాబు. సభ ముందు పెట్టారు. హెరిటేజ్ తన కుటుంబ సంస్థ అని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ ఉత్పత్తులను ఎన్నడూ ప్రభుత్వ శాఖలు తీసుకోలేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో భారతి సిమెంట్స్ ను ప్రభుత్వ నిర్మాణాల కోసం ఉపయోగించిన వైనాన్ని కూడా ప్రస్తావించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టిటిడి ప్రక్షాళనకు పూనుకున్నామని.. అప్పుడే నెయ్యి కల్తీ వ్యవహారం బయటపడిందని.. రాష్ట్ర ప్రభుత్వం తరపున దర్యాప్తు బృందాన్ని నియమిస్తే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లి సిబిఐ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని కోరిందని చంద్రబాబు గుర్తు చేశారు.

**జరిగింది ఇది..**

గత కొన్ని నెలలుగా సిబిఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపట్టిందని.. నెయ్యిలో కల్తీ జరిగిందని నివేదిక ఇచ్చిందని.. చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిందని.. అయితే ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం తరపున ఒక ఏకసభ్య కమిషన్ నియమించామని.. దానిపై కూడా సుబ్రహ్మణ్యస్వామితో పిటీషన్ వేయించిన విషయాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. కానీ అత్యున్నత న్యాయస్థానం కొట్టి వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పులు చేసి.. విచారణను అడ్డుకోవాలని.. ప్రభావితం చేయాలని.. ప్రయత్నాలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడికక్కడే అడ్డంకులు ఎదురయ్యాయని గుర్తు చేశారు. చేసిన తప్పిదాలే ఆ పార్టీకి ఇప్పుడు శాపంగా మారాయని చెప్పుకొచ్చారు.

**ఇందాపూర్ పై వివరణ**

అసలు హెరిటేజ్ అనే అంశాన్ని ఆత్మరక్షణలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెరపైకి తెచ్చిందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. ఇందాపూర్ అనేది ప్రముఖ డైరీలకు కో మ్యానుఫ్యాక్చరింగ్ అందిస్తూ ఉంటుందని.. అందులో హెరిటేజ్ ఒకటని చెప్పుకొచ్చారు చంద్రబాబు. హెరిటేజ్ అనేది తన కుటుంబ సంస్థ అని చెప్పిన చంద్రబాబు.. ఏ ప్రభుత్వ శాఖలో కూడా హెరిటేజ్ ఉత్పత్తులను వినియోగించుకున్న దాఖలాలు లేవని తేల్చి చెప్పారు. సభ ముందు పూసకు గుచ్చినట్లు చెప్పారు. అయితే సభకు వచ్చి దీనిపై వాదనలు వినిపించాల్సిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాత చింతకాయ మాదిరిగా.. సభకు వచ్చేందుకు ఇష్టపడలేదు. రేపు శాసనమండలిలో సైతం హెరిటేజ్ పై సుదీర్ఘ వాదనలతో పాటు చర్చలు జరిగే అవకాశం ఉంది. అక్కడ కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తి ఆత్మ రక్షణలో పడేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం అవుతుంది.

# లోకేష్ వెంట జగన్.. ఓపెన్ ఆఫర్!

**ముద్ర న్యూస్ :**

ఇప్పుడు అంతటా క్రికెట్ ఫీవర్ నెలకొంది. టి20 ప్రపంచ కప్ టోర్నీ జరుగుతోంది. ఇండియా టీం బాగానే ఆడుతోంది. అయితే ఇండియా టీం ఆడే కీలక మ్యాచులు వీక్షించేందుకు ఏపీ మంత్రి నారా లోకేష్ వెళ్తుంటారు. మొన్ననే కొలంబో వెళ్లి వచ్చారు. అయితే లోకేష్ క్రికెట్ మ్యాచ్లు చూసేందుకు వెళ్లిన విషయాన్ని ప్రస్తావిస్తూ జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేశారు. అయితే దానిపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు నారా లోకేష్. టి20 ప్రపంచ కప్ లో భారత్ ఫైనల్ కు వెళ్తే.. తప్పకుండా ఫైనల్ మ్యాచ్ చూసేందుకు వెళ్తానని తేల్చి చెప్పారు. తాను వెళ్లడమే కాదు జగన్మోహన్ రెడ్డిని సైతం తీసుకెళ్తానని చెప్పారు. నారా లోకేష్ క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు హాజరు కావడంపై టీడీపీ, వైసిపి మధ్య సోషల్ మీడియాలో వార్ జరిగింది. ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ సెటైర్లు వేశారు.

**క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు..**

మంత్రి నారా లోకేష్ కు క్రికెట్ అంటే చాలా ఇష్టం. బాగా ఆడుతారు కూడా. ఎంతటి బిజీగా ఉన్న క్రికెట్ మ్యాచ్ అంటే చాలు వాలిపోతారు. పైగా ఏపీలో క్రికెట్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. అంతర్జాతీయ మైదానాలను ఏర్పాటు చేయాలని చూస్తోంది. ఈ తరుణంలో ఐసిసి అధ్యక్షుడిగా ఉన్న జై షా తో లోకేష్ సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడే జై షా. క్రికెట్ మ్యాచ్ చూసేందుకు వెళ్లిన ప్రతిసారి లోకేష్ జై షా ను కలుస్తూ ఉంటారు. మొన్న ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ ను సైతం కలిసి చూస్తుంటారు. అయితే ప్రభుత్వ ఖర్చులతో నారా లోకేష్ క్రికెట్ మ్యాచ్ లు చూస్తున్నారు అంటూ జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేశారు. వైసిపి సోషల్ మీడియా సైతం దీనినే హైలెట్ చేస్తూ వచ్చింది. అందుకే నారా లోకేష్ ఇప్పుడు సెటైరికల్ గా మాట్లాడారు.

**బిజీ షెడ్యూల్ తో..**

ముందు రోజు రాత్రి పాకిస్తాన్ తో కొలంబోలో భారత్ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఎంతో సందడిగా గడిపారు లోకేష్. ఆ తరువాత రోజు ఉదయం మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతి వచ్చారు. ఆయనకు స్వాగతం పలికారు లోకేష్. ఈ తరుణంలోనే జగన్మోహన్ రెడ్డి స్పందించి మాట్లాడారు. క్రికెట్ మ్యాచ్ చూసేందుకు కొలంబో గ్రౌండ్ వరకు వెళ్లడం ఎందుకు.. చూడాలనుకుంటే టీవీలో సరిపోతుంది అంటూ సెటైర్లు వేశారు. అయితే దీనిపై ఫ్యాక్ట్ చెక్ రంగంలోకి దిగింది. మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చులతోనే క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు వెళ్తున్నారని క్లారిటీ ఇచ్చింది. అయితే ఇప్పుడు దాని పైనే నారా లోకేష్ స్పందించారు. భారత్ t20 టోర్నీలో ఫైనల్ కు వస్తే మ్యాచ్ చూసేందుకు వెళ్తానని.. జగన్ వస్తే తీసుకెళ్తానని.. మ్యాచ్ టికెట్లు నావే.. ఫ్లైట్ టికెట్లు నావే.. సొంత డబ్బుతో మ్యాచ్ చూడడానికి వెళ్దాం.. నీ దుడ్లు ఏమైనా పెట్టానా అంటూ నారా లోకేష్ సెటైరికల్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతుంది.

# పెబ్బేరు సంత స్థలం పేరిట భారీ అవినీతి కుట్ర

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**ముద్ర, పెబ్బేరు :**




పెబ్బేరు సంత స్థలం అంశంలో భారీ అవినీతి, దోపిడీకి కుట్ర జరుగుతోందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన పెబ్బేరు లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. గత మూడు దశాబ్దాలుగా సర్వే నంబర్ 392కు సంబంధించిన భూవివాదం భూ యజమానులు మరియు దేవాదాయ శాఖ మధ్య న్యాయస్థానంలో కొనసాగుతోందని తెలిపారు. 2003, 2007, 2022 సంవత్సరాల్లో భూ యజమానులకు అనుకూలంగా తీర్పులు వచ్చినట్టు స్పష్టం చేశారు. అయినప్పటికీ, ఎన్నికల సమయంలో 30 ఎకరాలు 19 గుంటల భూమి మొత్తం ప్రభుత్వానిదేనని, తాను కబ్జా చేయడానికి కుట్ర చేస్తున్నానని నిరాధార ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఒక నెలలో సంత స్థలాన్ని ప్రభుత్వ పరంగా స్వాధీనం చేసుకుంటామని ప్రకటించిన నాయకులు మూడేళ్లు గడిచినా మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఇప్పుడు భూసేకరణ పేరిట భారీ దోపిడీకి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పెబ్బేరు ప్రజలు, వ్యాపారస్తుల ప్రయోజనాల కోసం భూ యజమానులతో చర్చించి 16 ఎకరాలు సంత స్థలంగా ఇస్తే ప్రత్యామ్నాయంగా వ్యవసాయ భూమి అందిస్తామని అంగీకార పత్రం తీసుకున్నామని చెప్పారు. అయితే ఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. తాజా న్యాయస్థాన తీర్పుతో 30 ఎకరాల 19గుంటల భూమి యజమానులకే చెందుతుందని స్పష్టమైనప్పటికీ, అప్పట్లో విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు మౌనం వహిస్తున్నారని విమర్శించారు. భూసేకరణ పేరిట పరిహారం ఇవ్వకుండా భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం, భూ యజమానులకు ప్రత్యామ్నాయంగా జిల్లా సరిహద్దులు దాటి అత్యంత విలువైన భూమిని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఇస్తామని చెప్పి, అందులో భాగాన్ని ఇతరులకు ఇవ్వాల్సి ఉంటుందని సూచించారన్నారు. ఇది వేల కోట్ల రూపాయల దోపిడీకి దారితీసే కుట్రగా అభివర్ణించారు. ఈ సమావేశంలో వనం రాములు యాదవ్, దిలీప్ రెడ్డి, కర్రే స్వామి, కౌన్సిలర్ సౌజన్య మన్యం, వెంకటేష్, రాజశేఖర్, విశ్వరూపం, ఎద్దుల సాయి, గోపి, సహదేవుడు, శేఖర్, రామకృష్ణ, రాము, రాములు, భారతి, మాధవరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును స్వాగతించి అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి

**ముద్ర, తాండూర్ :**




వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రాంత ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఆదరణ, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరేయడం చూసి ఓర్వలేక బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ రహూఫ్, సర్దార్ ఖాన్, ప్రభాకర్ గౌడ్, జుబెర్ లాల పాల్గొని మాట్లాడారు. తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి తాండూర్ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అందువల్ల ఏ ఎన్నికల్లో చూసినా తాండూర్ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పైన నమ్మకంతో 19 మంది కౌన్సిలర్లను గెలిపించడం చూసి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఓర్వలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అనవసర విషయాల్లో జోక్యం చేసుకునే అలవాటు మనోహర్ రెడ్డికి లేదని, ఈ విషయాన్ని ప్రతిపక్ష సభ్యులు గ్రహించి తాండూర్ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో చైర్ పర్సన్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**ముద్ర, రంగారెడ్డి జిల్లా :**




ఈనెల 25వ తేదీ బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నుంచి కలెక్టర్ సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, పోలీస్, విద్యుత్, విద్యాశాఖ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 200 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,54,472 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 84,301 మంది మొదటి సంవత్సరం, 70,171 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. 31 ప్రశ్నపత్ర భద్రతా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, సమూహ నకిలీ చర్యలకు తావు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని, పరీక్షా సమయాల్లో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రాల్లో ప్రథమ చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు సహా ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి, అనంత్ రెడ్డి, సరిత, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి, పోలీస్, పోస్టల్, ఆర్టీసీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు

# పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ ప్రతీక్ జైన్

**ముద్ర, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వికారాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అడిషనల్ ఎస్పి రాము నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈనెల 25 నుంచి మార్చి 18 వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 16400 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 13579 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ నాయక్ , డీఈఓ రేణుకా దేవి, డీపీఓ జయసుధ, ఆర్టిసి ఆర్.ఎం నమ్రత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఏటీఎం నగదు దొంగ సికింద్రాబాద్ వాసి

- టీమ్ వర్క్ తో కేసును చేదించిన పోలీసులు
- అభినందించిన డీసీపి శ్రీనివాస్
- రూ.34.90 లక్షలు స్వాధీనం

**ముద్ర, శేరిలింగంపల్లి :**




గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం నగదు రవాణా వాహనం నుంచి నగదు అపహరణ చేసిన కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలకు నగదు సరఫరా చేస్తున్న వాహనం నుంచి రూ. 56 లక్షల నగదు అపహరించిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు అదే రోజు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజ్ సేకరణ, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, సంబంధిత సిబ్బంది విచారణ చేపట్టారన్నారు. సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ నివాసి అయిన నిందితుడు బడిగెరె అజిత్ కుమార్ అలియాస్ శివ(34) సంగెం సెక్యూరిటీ ఏజెన్సీలో డ్రైవర్గా విధులు నిర్వర్తిస్తున్నాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహల్ స్వస్థలమని, ఏటీఎంలో నగదు ఫిల్ చేస్తున్న సమయంలో సహచరులు వాహనం బయట ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకుని అజిత్ కుమార్ వాహనాన్ని నగదుతో సహా తీసుకొని పారిపోయాడన్నారు. సిబ్బందిని మభ్యపెట్టి గద్దర్ చౌరస్తా, నల్లగండ్ల ప్రాంతాలకు వెళ్లి నగదు ఉన్న ట్రంక్ బాక్స్ను తీసుకుని వాహనాన్ని అక్కడే వదిలి ఆటోలో పారిపోయాడని తెలిపారు. అదే రోజు రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలోని ఒక లాడ్జ్లో సాధారణ ప్రయాణికుడిలా దిగాడన్నారు. యాక్స్ బ్లేడ్తో నగదు పెట్టెను తెరిచి డబ్బును బ్యాగ్లో పెట్టుకుని ఈనెల 13న అనంతపూర్కు వెళ్లాడని, అనంతరం బళ్లారి, బెంగళూరు, పుణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులనుండి తప్పించుకునే ప్రయత్నం చేశాడన్నారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు ఈరోజు ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదే రోజు విచారణలో అతని వద్ద నుంచి రూ. 34.90లక్షల నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి, పంచనామా నిర్వహించామని తెలిపారు. మిగిలిన నగదును జల్సాల కోసం వాడుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని ఈరోజు రిమాండ్కు తరలించామన్నారు. డ్రైవర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం 2005 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడి అనుమానాస్పద కదలికలను గమనించి పోలీసులకు సమాచారం అందించిన ఎస్వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్ను పోలీసులు అభినందించారు. ఈ కేసును డీసీపీ సెరిలింగంపల్లి జోన్ సీ హెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో, నార్సింగి సీసీఎస్ మాదాపూర్ సహకారంతో గచ్చిబౌలి పోలీసులు, డిటెక్టివ్ విభాగం, క్రైమ్ బృందం సమన్వయంతో ఛేదించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
25.02.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**పరీక్షల వేళ విద్యార్థులకు జాగ్రత్తలు**

సమయ నిర్వహణ పరీక్షలో ప్రతి ప్రశ్నకు సరిపడా సమయం కేటాయించాలి. చివర్లో రివిజన్ కోసం కొంత సమయం ఉంచాలి.





# ఆసీస్ గడ్డపై స్మృతి మంధాన సత్తా



భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఆస్ట్రేలియా పర్యటనలో మరోసారి తన ప్రతిభను నిరూపించారు. బ్రిస్బేన్‌లో జరిగిన తొలి వన్డేలో అర్ధశతకం సాధించి జట్టుకు బలమైన ఆరంభం అందించారు.

**ఆస్ట్రేలియాపై అరుదైన ఘనత**

ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టుపై వన్డేల్లో 11వసారి 50కు పైగా స్కోరు నమోదు చేసి స్మృతి మంధాన ప్రత్యేక రికార్డు సృష్టించారు. ఆసీస్‌పై అత్యధిక హాఫ్ సెంచరీలు సాధించిన తొలి ఆసియా మహిళా క్రికెటర్‌గా నిలిచారు.

బౌన్సీ పిచ్ పరిస్థితుల్లోనూ ధైర్యంగా బ్యాటింగ్ చేస్తూ భారత మహిళల జట్టుకు పోటీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె ఇన్నింగ్స్ మరోసారి జట్టుకు ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

# బ్రిస్బేన్ వన్డేలో భారత్‌కు పరాజయం

ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మహిళల క్రికెట్ జట్టు ఓటమితో ప్రారంభించింది. బ్రిస్బేన్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 48.3 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రారంభంలోనే ప్రతీక రావల్, షెఫాలీ వర్మ తక్కువ స్కోర్లకే ఔటవ్వడంతో జట్టు ఒత్తిడిలో పడింది. అయితే స్మృతి మంధాన (58), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (53) అర్ధశతకాలతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. చివర్లో కశ్వీ గౌతమ్ 43 పరుగులు చేసి జట్టును 200 దాటించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో యాష్లీ గార్డ్నర్ మూడు వికెట్లు తీశారు. 215 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టు 38.2 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అలిస్సా హీలీ (50), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (32) శుభారంభం ఇవ్వగా, బెత్ మూనీ 76 నాటౌట్‌తో మ్యాచ్‌ను ముగించింది. భారత్ తరఫున శ్రీ చరణి రెండు వికెట్లు సాధించింది.



# భారత్‌పై దృష్టి పెట్టిన జింబాబ్వే

టీ20 ప్రపంచకప్ 2026 సూపర్8 దశలో వెస్టిండీస్ చేతిలో భారీ తేడాతో ఓడిన జింబాబ్వే క్రికెట్ జట్టు, ఇప్పుడు తన పూర్తి ఫోకస్‌ను భారత క్రికెట్ జట్టుపై కేంద్రీకరించింది. సెమీ ఫైనల్ ఆశలు నిలుపుకోవాలంటే ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా మెరుగైన ప్రదర్శన అవసరమని జట్టు వర్గాలు భావిస్తున్నాయి.

జింబాబ్వే హెడ్ కోచ్ జస్టిన్ సమన్స్ మాట్లాడుతూ, భారత్ దూకుడైన బ్యాటింగ్ శైలిని అవలంబిస్తుందని తెలిపారు. మ్యాచ్‌లో ఏ దశలోనైనా భారత బ్యాటర్లు ఒత్తిడిని ఎదురుదాడితో తిప్పికొడతారని, అందుకే బౌలింగ్ వ్యూహాలు మరింత కట్టుదిట్టంగా ఉండాలని పేర్కొన్నారు. వెస్టిండీస్ మ్యాచ్ తమకు గుణపాఠమైందని, ముఖ్యంగా ఒత్తిడి పరిస్థితుల్లో శాంతంగా ఆడాల్సిన అవసరం ఉందని సమన్స్ అభిప్రాయపడ్డారు. చెన్నై వేదికగా గురువారం జరగనున్న ఈ కీలక పోరులో స్పిన్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని, అందుకు తగిన ప్రణాళికలతోనే బరిలోకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు.

# "భారత్‌కు అసలు వేగం లేదు"

**షోయబ్ అక్తర్**

టీ20 ప్రపంచకప్2026 సూపర్8లో భారత క్రికెట్ జట్టు బౌలింగ్‌పై పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు ప్రభావం చూపలేకపోయారని అన్నారు. "హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే మంచి ఆటగాళ్లే అయినా, ప్రత్యర్థి బ్యాటర్లను భయపెట్టే స్థాయి వేగం లేదు. డెత్ ఓవర్లలో కట్టుదిట్టమైన ఫాస్ట్ బౌలింగ్ అవసరం" అని అక్తర్ పేర్కొన్నారు. అలాగే వరుణ్ చక్రవర్తి కూడా తన సహజ రిథమ్‌లో కనిపించలేదని, మధ్య ఓవర్లలో పరుగులు నియంత్రించలేకపోవడమే ఓటమికి కారణమైందని అభిప్రాయపడ్డారు. పెద్ద టోర్నీల్లో విజయానికి నాణ్యమైన వేగ బౌలర్లు కీలకమని అక్తర్ స్పష్టం చేశారు.





# మహిళా జట్టుకు గర్వకారణం.. జెర్సీపై 'సింగిల్ స్టార్'

భారత మహిళా క్రికెట్ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైంది. 2025 వన్డే ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్న భారత మహిళా క్రికెట్ జట్టు, ఇప్పుడు తమ జెర్సీపై విజయం సూచించే 'ఒక స్టార్'ను సగర్వంగా ధరించింది. ఇది జట్టు సాధించిన తొలి ప్రపంచకప్ టైటిల్‌కు గుర్తుగా నిలిచింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత మహిళల జెర్సీపై బీసీసీఐ లోగో పైన మెరిసే ఆ నక్షత్రం అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. అంతర్జాతీయ సంప్రదాయం ప్రకారం ప్రపంచకప్ గెలిచిన ప్రతిసారి జెర్సీపై ఒక స్టార్ జోడించబడుతుంది. 1978లో తొలి వన్డే ఆడినప్పటి నుంచి ఎదురుచూస్తున్న ఘనతను 2025లో సాధించడంతో ఈ గుర్తింపు వచ్చింది. ఈ మార్పుకు సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో విస్తృతంగా పంచుకుంటున్నారు. పురుషుల జట్టుకు ఉన్న నక్షత్రాల సరసన ఇప్పుడు మహిళా జట్టుకూ ప్రత్యేక గుర్తింపు రావడం భారత మహిళా క్రికెట్ అభివృద్ధికి ప్రతీకగా భావిస్తున్నారు.

# వాంఖడే అంటే అంతే.. పరుగుల మోతే..

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 సూపర్-8 పోరులో వెస్టిండీస్ క్రికెట్ జట్టు, జింబాబ్వే క్రికెట్ జట్టు మధ్య మ్యాచ్ రికార్డులు సృష్టించింది.

**31 సిక్సర్ల వర్షం**

ఈ మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్సర్లతో విరుచుకుపడటంతో మొత్తం 31 సిక్సర్లు నమోదయ్యాయి. టీ20 చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇంత భారీ సంఖ్యలో సిక్సర్లు నమోదు కావడం ఇదే తొలిసారి. ఇందులో వెస్టిండీస్ జట్టు 19 సిక్సర్లు బాదగా, జింబాబ్వే జట్టు 12 సిక్సర్లతో పోరాడింది.

**వెస్టిండీస్ ఆధిపత్యం**

ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ క్రికెట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. లక్ష్య ఛేదనలో జింబాబ్వే క్రికెట్ జట్టు పోరాడినా, వెస్టిండీస్ బౌలింగ్ దళం కట్టడి చేయడంతో 107 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో సెమీ ఫైనల్ రేసులో వెస్టిండీస్ స్థానం మరింత బలపడింది.

**వాంఖడేలో సిక్సర్ల సంచలనం**

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 సూపర్8 పోరులో వెస్టిండీస్ క్రికెట్ జట్టు, జింబాబ్వే క్రికెట్ జట్టు మధ్య మ్యాచ్ రికార్డులు సృష్టించింది.

**31 సిక్సర్ల వర్షం**

ఈ మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్సర్లతో విరుచుకుపడటంతో మొత్తం 31 సిక్సర్లు నమోదయ్యాయి. టీ20 చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇంత భారీ సంఖ్యలో సిక్సర్లు నమోదు కావడం ఇదే తొలిసారి. ఇందులో వెస్టిండీస్ జట్టు 19 సిక్సర్లు బాదగా, జింబాబ్వే జట్టు 12 సిక్సర్లతో పోరాడింది.

**వెస్టిండీస్ ఆధిపత్యం**

ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ క్రికెట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. లక్ష్య ఛేదనలో జింబాబ్వే క్రికెట్ జట్టు పోరాడినా, వెస్టిండీస్ బౌలింగ్ దళం కట్టడి చేయడంతో 107 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో సెమీ ఫైనల్ రేసులో వెస్టిండీస్ స్థానం మరింత బలపడింది.



# మహిళల టీ20 ప్రపంచకప్‌కు కౌంట్‌డౌన్

మహిళల టీ20 ప్రపంచకప్ పోరాటం జూన్ 12 నుంచి ఆరంభం కానుంది. ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లు ఈ మెగా టోర్నీలో తలపడేందుకు సిద్ధమయ్యాయి. మొదటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ మహిళల జట్టు, శ్రీలంక మహిళల జట్టు మధ్య పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌తో టోర్నీకి ఉత్సాహభరితమైన శ్రీకారం చుట్టబడుతుంది.

**దాయాదుల మ్యాచ్‌తో భారత్ ఆరంభం**

భారత మహిళల క్రికెట్ జట్టు తన ప్రచారాన్ని పాకిస్తాన్ మహిళల జట్టుతో ప్రారంభించనుంది. గ్రూప్ దశలో భారత్ ఆడే మ్యాచ్‌ల తేదీలు ఇలా ఉన్నాయి:

జూన్ 14: పాకిస్తాన్
జూన్ 17: నెదర్లాండ్స్
జూన్ 21: దక్షిణాఫ్రికా
జూన్ 25: బంగ్లాదేశ్
జూన్ 28: ఆస్ట్రేలియా

గ్రూప్ దశలో కీలకమైన ప్రతి మ్యాచ్ భారత్‌కు అత్యంత ప్రాధాన్యంగా మారనుంది. అభిమానులు ఈ తేదీలను గుర్తుంచుకుని జట్టుకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.



# టీమిండియా ఓటమి.. బౌలింగ్ కోచ్‌పై విమర్శలు

టీ20 ప్రపంచకప్ సూపర్8లో భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు చేతిలో భారీ తేడాతో ఓడిపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఓటమి అనంతరం భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌పై సోషల్ మీడియాలో ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి.

**సోషల్ మీడియాలో ఆరోపణలు**

దక్షిణాఫ్రికాకు చెందిన మోర్నీ మోర్కెల్‌పై కొందరు అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మ్యాచ్ వ్యూహాలు, బౌలింగ్ మార్పులపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయితే ఈ ఆరోపణలకు ఎలాంటి అధికారిక ఆధారాలు లేవు.ఇక ఈ చర్చలో ఆయన సోదరుడు, మాజీ క్రికెటర్ అల్బి మోర్కెల్ పేరును కూడా కొందరు ప్రస్తావిస్తున్నారు. అయినప్పటికీ భారత క్రికెట్ బోర్డు లేదా జట్టు యాజమాన్యం నుంచి ఈ విషయంపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అభిమానుల అసహనం వ్యక్తమవుతున్నా, ఆరోపణలు నిర్ధారణ కాలేదు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
25.02.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



## నాని బర్త్ డే రోజున డైరెక్టర్ ఎమోషనల్ పోస్ట్



టాలీవుడ్ నటుడు నాని పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల భావోద్వేగ సందేశం పంచుకున్నారు. ప్రస్తుతం వీరి కాంబినేషన్‌లో రూపొందుతున్న ది ప్యారడైజ్ చిత్రాన్ని ప్రస్తావిస్తూ, నాని తనపై ఉంచిన నమ్మకం ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు.గతంలో దసరా సమయంలో ఇచ్చిన స్వేచ్ఛ, సహకారం తన కెరీర్‌లో కీలకమైందన్నారు. ఇప్పుడు కూడా అదే విశ్వాసంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. చిత్ర నిర్మాణంలో మార్పులు చేసినా, పనితీరు విధానాల్లో కొత్త నిర్ణయాలు తీసుకున్నా నాని ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని చెప్పారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, 'ది ప్యారడైజ్'ను మరింత మెరుగ్గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి శ్రమిస్తున్నానని వెల్లడించారు. నాని వంటి నటుడితో పని చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. డైరెక్టర్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు కూడా ఈ జోడీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




## నానితో సుజీత్ స్టైలిష్ యాక్షన్ మూవీ

నేచురల్ స్టార్ నాని కొత్త ప్రాజెక్ట్‌పై ఆసక్తి పెరుగుతోంది. దర్శకుడు సుజిత్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది. ఇటీవల ప్రకటించిన టైటిల్ 'బ్లడీ రోమియో' సినిమాపై అంచనాలను మరింత పెంచింది. టైటిల్‌కు తగ్గట్టే కథలో ప్రేమ, యాక్షన్, భావోద్వేగాల మేళవింపు ఉండనున్నట్లు సమాచారం. నాని పాత్ర ఈసారి మరింత స్టైలిష్‌గా, యాక్షన్‌తో నిండిన గెటప్‌లో కనిపించనుంది. పోస్టర్‌లో గన్స్, గులాబీలు, కత్తుల డిజైన్‌తో ఇంటెన్స్ లుక్‌ను హైలైట్ చేశారు.ఇప్పటికే ఫన్ అండ్ యాక్షన్ మిక్స్ పాత్రల్లో ఆకట్టుకున్న నాని, ఈ చిత్రంలో కొత్త శైలి ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుజిత్ తన మార్క్ టేకింగ్‌తో సినిమాను తెరకెక్కిస్తున్నారని చిత్రవర్గాలు చెబుతున్నాయి. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్, యునానిమస్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. త్వరలో మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.

## అనుపమకు మటన్ బిర్యానీ షాక్

నటి అనుపమ పరమేశ్వరన్ ఓ ఇంటర్వ్యూలో తనకు ఎదురైన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. కార్తికేయ 2 షూటింగ్ సమయంలో సెట్స్‌కు వచ్చిన మేకపిల్లతో కాసేపు ఆడుకున్నానన్నారు. అయితే అదే రోజు మధ్యాహ్నం తినిన మటన్ బిర్యానీ ఆ మేకపిల్లతో తయారైందని తెలిసి తీవ్రంగా షాక్ అయ్యానని చెప్పారు. ఆ విషయం తెలుసుకున్న వెంటనే భోజనం మానేసి, చాలా రోజుల పాటు మటన్ తినలేక పోయానని వెల్లడించారు. ఆ జ్ఞాపకం తరచూ గుర్తుకు వచ్చేదని, ఇటీవలే మళ్లీ నాన్‌వెజ్ తినడం ప్రారంభించానని తెలిపారు. ప్రస్తుతం అనుపమ కొత్త చిత్రాలతో బిజీగా ఉన్నారు. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు.






## 'ది కేరళ స్టోరీ–2' టీజర్‌పై వివాదం.. హైకోర్టు కీలక ఆదేశాలు

'' టీజర్ విడుదలైన వెంటనే దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ముఖ్యంగా లో రాజకీయ వర్గాలు, సామాజిక సంస్థలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. సినిమా రాష్ట్రాన్ని ప్రతికూలంగా చూపుతోందని,సమాజంలో విభేదాలు పెంచేలా కంటెంట్ ఉందని ఆరోపణలు వచ్చాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు అధికార, విపక్ష నాయకులు కూడా సినిమాపై విమర్శలు గుప్పించారు. కళాత్మక స్వేచ్ఛ పేరుతో ఒక ప్రాంతాన్ని తప్పుగా ప్రతిబింబించడం సరైంది కాదని అభిప్రాయాలు వెలువడ్డాయి. ఈ వివాదం నేపథ్యంలో కేరళకు చెందిన శ్రీదేవ్ నంబూదిరి హైకోర్టును ఆశ్రయించారు. టీజర్, ట్రైలర్‌లు ప్రజల భావోద్వేగాలను దెబ్బతీస్తున్నాయని పేర్కొంటూ సెన్సార్ సర్టిఫికేట్ రద్దు చేయాలని, విడుదలను నిలిపివేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ అంశంపై విచారణ జరిపిన కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిజూ కురియన్ థామస్ కీలక సూచనలు చేశారు. ప్రజల్లో నెలకొన్న ఆందోళనను పరిగణనలోకి తీసుకుని టీజర్, ట్రైలర్‌లను తక్షణం వెనక్కి తీసుకోవాలని చిత్రబృందానికి సూచించారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తామని ప్రకటించిన నిర్మాణ సంస్థ , నిర్మాత టీజర్‌ను ఉపసంహరించుకుంటామని తెలిపారు. అంతేకాకుండా, సినిమా మొత్తం కంటెంట్‌పై నిర్ణయం తీసుకునే ముందు ప్రత్యేక ప్రదర్శన నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఫిబ్రవరి 25న కోర్టు సమక్షంలో స్క్రీనింగ్ జరగనుంది. ఇప్పటికే యూ/ఏ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ, కోర్టు తుది తీర్పు తర్వాతే విడుదలపై స్పష్టత రానుంది. ఫిబ్రవరి 27న విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్ర భవిష్యత్తుపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పరిణామం భావ ప్రకటన స్వేచ్ఛ, సినీ స్వాతంత్ర్యం, సామాజిక బాధ్యతల మధ్య ఉన్న సున్నితమైన సరిహద్దులపై మళ్లీ చర్చను రేకెత్తించింది. ఒక వర్గం సినిమాను వాస్తవాల ప్రదర్శనగా సమర్థిస్తుండగా, మరొక వర్గం రాజకీయ ప్రయోజనాల కోణంలో విమర్శిస్తోంది. హైకోర్టు తుది నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారింది.



## విరోష్ వేడుకలకు సినీ సెలబ్రిటీలు

నటి రష్మిక మందన్న, నటుడు విజయ్ దేవరకొండ వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్లో ఘనంగా కొనసాగుతున్నాయి. అభిమానులు 'విరోష్'గా పిలిచే ఈ జంట పెళ్లికి పలువురు సినీ ప్రముఖులు హాజరవుతున్నారు. ఇప్పటికే దర్శకుడు తరుణ్ భాస్కర్, నటి ఈషా రెబ్బా, స్టైలిస్ట్ శ్రావ్య వర్మ వేడుకల కోసం అక్కడికి చేరుకున్నారు. అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సహా మరికొందరు ప్రముఖులు కూడా పాల్గొననున్నట్లు సమాచారం.పరిమిత అతిథుల మధ్య అత్యంత ప్రైవేట్‌గా జరుగుతున్న ఈ వేడుకల్లో మెహందీ, హల్దీ, సంగీత్ కార్యక్రమాలు సందడిగా సాగుతున్నాయి. సోషల్ మీడియాలో వేడుకలకు సంబంధించిన చిత్రాలు వైరల్ అవుతున్నాయి.

## పునర్వికకోసం మంచు మనోజ్ పోస్ట్

కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన చిన్నారి పునర్వికకు ప్రాణరక్షక ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమని వైద్యులు తెలిపారు. కుటుంబానికి సాధ్యం కాకపోవడంతో సోషల్ మీడియా ద్వారా సహాయం కోరగా, ఇప్పటివరకు సుమారు రూ.8 కోట్లు సమీకరించినట్లు సమాచారం. ఈ విషయంపై నటుడు స్పందించారు. చిన్నారి పరిస్థితి తనను కలిచివేసిందని పేర్కొంటూ, ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య పరిస్థితి సున్నితంగా ఉండటంతో ఎవరూ ప్రత్యక్షంగా కలవవద్దని, విరాళాలు-ప్రార్థనలు అందించాలని కోరారు. పునర్విక కోసం కొనసాగుతున్న ఈ ఆన్‌లైన్ ఉద్యమానికి నెటిజన్ల మద్దతు పెరుగుతోంది.





## రాయల్ లుక్‌లో మెరిసిన శ్రీలీల

ఇటీవల జరిగిన అవార్డ్స్ వేడుకలో స్టైలిష్ అవతారంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రీమ్ షేడ్‌లో మెరుపులు మెరిసే చీరలో ఆమె సొగసును చాటుకున్నారు. స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో ఆధునిక స్పర్శ జోడించారు. తక్కువ ఆభరణాలు, మృదువైన మేకప్, లూజ్ వేవ్స్ హెయిర్ స్టైల్‌తో గ్రాండ్ ఈవెంట్‌కు తగిన రాయల్ లుక్‌లో దర్శనమిచ్చారు. సినిమాల పరంగా ఇటీవల ఆశించిన విజయాలు దక్కకపోయినా, కొత్త ప్రాజెక్టులతో ఆమె మళ్లీ జోరు పెంచే ప్రయత్నంలో ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ ఎంట్రీ టీజర్ కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. సౌత్ నుంచి నార్త్ వరకూ తన ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలనే లక్ష్యంతో శ్రీలీల ముందుకు సాగుతున్నారు.



## మహేశ్ బాబు–రాజమౌళికి గొడవ పెట్టిన ఆర్జీవీ

సోషల్ మీడియాలో మరోసారి దర్శకుడు రామ్ గోపాల్ వర్మ హాట్ టాపిక్‌గా మారారు. ఏఐ సాయంతో రూపొందించిన ఓ ఫైట్ వీడియోను షేర్ చేస్తూ, స్టార్ హీరో మహేశ్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి మధ్య గొడవ జరిగినట్లు చూపించారు. వీడియోలో ఇద్దరూ వాగ్వాదానికి దిగినట్లుగా, తర్వాత ఘర్షణకు దారి తీసినట్లుగా చూపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. 'సినిమా ఈజ్ డెడ్' అనే వ్యాఖ్యను జోడిస్తూ వర్మ పోస్ట్ చేయడం చర్చకు కారణమైంది. అయితే ఇది పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించిన కంటెంట్ అని స్పష్టమైంది. కొందరు ఈ క్రియేటివిటీని మెచ్చుకుంటే, మరికొందరు ఇలాంటి వీడియోలు తప్పుదారి పట్టించే ప్రమాదం ఉందని విమర్శిస్తున్నారు. అభిమానులు మాత్రం సరదాగా కామెంట్లు చేస్తూ వైరల్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, మహేశ్ బాబు-రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసి సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వచ్చిన ఏఐ వీడియో సోషల్ మీడియాలో మరింత హల్‌చల్ సృష్టిస్తోంది.

## చరణ్‌పై కామెంట్లకు శిరీష్ క్లారిటీ

అల్లు శిరీష్ వివాహ వేడుకల సందర్భంగా అల్లు అర్జున్ నివాసంలో ఏర్పాటు చేసిన వేడుకకు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. రామ్ చరణ్-ఉపాసన దంపతులు కూడా పాల్గొన్నారు. వేడుక ఫొటోలు వైరల్ కావడంతో, అయ్యప్ప మాలలో ఉన్న చరణ్ పార్టీకి ఎలా వచ్చారని సోషల్ మీడియాలో ప్రశ్నలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలకు శిరీష్ సమాధానం ఇచ్చారు. పార్టీ ప్రారంభానికి ముందే చరణ్ వచ్చి శుభాకాంక్షలు తెలియజేసి వెళ్లిపోయారని తెలిపారు. ఆ సమయంలో ఎలాంటి వేడుకలు ప్రారంభం కాలేదన్నారు. చరణ్ మాల పట్ల ఉన్న భక్తి అందరికీ తెలిసిందేనని, అపోహలు సృష్టించవద్దని సూచించారు.



Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013.
Published at H. No. 6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad-500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com